# మనం



## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

ఆదివారం - 21 - జూన్ - 2026 : పేజీలు 16


## నీట్ పరీక్ష నిర్వహణపై దిశ,నిర్దేశం ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



❍ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ❍ జిల్లా ఎస్పీ పీ.జగదీష్

❍ నీట్ పునఃపరీక్ష ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశాం

**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 20 మనంన్యూస్ :**
ఈనెల 21వతేదీ ఆదివారం జరగనున్న నీట్(యుజి)2026 పునః పరీక్ష ఏర్పాట్లపై శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ అన్ని జిల్లాల కలక్టర్లు,ఎస్పిలతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. రాష్ట్రం నుండి 65వేల 790 మంది అభ్యర్థులు నీట్ పరీక్ష వ్రాయనున్నారని, ఇందుకోసం 185 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని ఎటువంటి అవకతవకలకు

మిగతా 2లో

## రైతన్నకు అండగా...అన్నదాత సుఖీభవ

### పీఎం కిసాన్ తొలి విడత నిధుల విడుదల



**విడపనకల్ జూన్ 20 మనంన్యూస్ :**
ఉరవకొండ నియోజకవర్గం, విడపనకల్లు మండలం, వి.కొత్తకోట గ్రామంలో“అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్“ పథకం 2026–27 కింద మొదటి విడత ఆర్థిక సహాయాన్ని రైతు కుటుంబాల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ గారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని అర్హత కలిగిన ప్రతి రైతన్నకు ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు. “అన్నదాతసుఖీభవ – పీఎం కిసాన్“ పథకం కింద మొదటి విడతగా రాష్ట్ర వ్యాప్తంగా 46,85,838 మంది రైతులఖాతాల్లో ఒక్కొక్కరికి రూ. 3,000 చొప్పున మొత్తం రూ. 3,125 కోట్ల ఆర్థిక సహాయాన్ని జమ చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజలకు

మిగతా 2లో






## ఎవరిని భయపెట్టేందుకు !?

- రమణరావు నిమిత్తమాత్రుడేనా !
- చక్రం తిప్పింది ఓ డాక్యుమెంట్ రైటర్, అప్పటి ఓ సీనియర్ అసిస్టెంట్ కాదంటారా ?
- మాజీ ఎమ్మెల్యే మాటలతో.. జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో టెన్షన్ వాతావరణం
- పేరుకే పాపంపేట.. జిల్లా అంతటా పలుచోట్ల డబుల్ రిజిస్ట్రేషన్లు
- ప్రభాకరుడి ప్రతిజ్ఞను రాజకీయ కోణంలో చూస్తున్న పలువురు నేతలు
- కలెక్టర్ ఉద్వాసన పలికితే.. అర్బన్ టూ జిల్లా అంతటా ఉద్యోగులెందరికో ఊస్టింగే !

***అనంతపురం, జూన్ 20 మనంన్యూస్ :***

అత్త మీద కోపం దుత్త మీద చూపినట్లుగా తయారైందట ఆ మాజీ ఎమ్మెల్యే తీరు. ఎవరి కోసం చేస్తున్నాడో, ఎవరిని భయపెట్టాలని చూస్తున్నాడో అంతు పట్టకుండా ఉందట. కనీస అవగాహన లేకుండా జరిగిన తప్పిదాన్ని మొత్తం ఒకరిపైనే నెట్టేయడం. ఆ తప్పిదంలో తక్కిన వారందరినీ వదిలేయడం, అది కూడా నిరంతర బాధితుల పక్షాన పోరాటం కాకుండా అర్బన్‌లో ఎక్కడో ఒక చోట మంచి పని జరిగితే చాలు.. లేడికి లేచిందే పరుగు అన్నట్లుగా ‘తగుదునమ్మా’ అని ఒక రకమైన పొంతనలేని సంచలన వ్యాఖ్యలు చేస్తూ మీడియా ముందు దర్శనమిస్తున్నాడన్న అపవాదను మూటకట్టుకుంటున్నాడట ఆ మాజీ. ఓ రెండు రోజుల కిందట టీడీపీ జాతీయ కార్యదర్శిని అని చెప్పుకుంటున్న ఆ మాజీ ఎవరిని భయపెట్టేందుకో.. ఏమో తెలియదు కానీ, అనంతపురం అర్బన్ పరిధిలో రూ.150–200 కోట్లు జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి జరిగిందని, అనంతపురం రూరల్ పరిధిలోని పాపంపేట భూములే అందుకు తార్కాణంగా నిలుస్తున్నాయని, కారకుడైన సబ్ రిజిస్టర్ రమణరావ్‌ను అప్పట్లో అధికారులు రమారమీ ఏడాది కిందట సస్పెండ్ చేసి మళ్లీ తిరిగి మదనపల్లికి పోస్టింగ్ ఇచ్చారంటూ, ఇతనికి పోస్టింగ్ ఇవ్వడం ముమ్మాటికి తప్పని, ఇలాంటి ఉద్యోగులను ఉద్యోగం నుండి ఉద్వాసన చేయాలని హెచ్చరిక చేశారు. ఇదేకాక ఆ సబ్ రిజిస్టర్ నాలుగైదుసార్లు సస్పెండ్ అయ్యారని కూడా వ్యాఖ్యలు చేశారు.

### మాజీ ఎమ్మెల్యే మాటల్లో నిజం ఎంత ?

జిల్లాలోని ఏ సబ్ రిజిస్టర్ కార్యాలయంలోనైనా సరే సబ్ రిజిస్టర్‌గా పని చేయాలంటే కత్తి మీద సామే. అందులో మరీ ముఖ్యంగా అనంతపురం అర్బన్‌లో పెద్దగా చెప్పనవసరం లేదు. అన్నివిధాలా ఆరి తేరిన వారికి

>> 2లో..

## విలువలతో కూడిన విద్యతోనే ఆదర్శ సమాజ నిర్మాణం సాధ్యం



**రాయదుర్గం జూన్ 20 మనం న్యూస్ :**
సమాజం పట్ల బాధ్యత, విలువలు, సామాజిక చైతన్యంతో కూడిన సంపూర్ణమైన విద్యను విద్యార్థులకు అందించినప్పుడే ఆదర్శవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. గుమ్మగట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో లెనిన్ బాబు సారథ్యంలో చేపడుతున్న “విలువల బడులు“ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఒక విద్యార్థిని కేవలం చదువులోనే కాదు, సమాజానికి ఉపయోగపడే మంచి పౌరుడిగా తీర్చిదిద్దడమే విద్య యొక్క అసలు లక్ష్యమన్నారు. అలాంటి విద్యార్థులు తయారైతేనే భవిష్యత్ తరాలకు మంచి సమాజాన్ని అందించే అవకాశం కలుగుతుందన్నారు. విద్యార్థులకు ఒత్తిడిలేని విద్యతో పాటు పర్యావరణం పై అవగాహన, నైతిక విలువలు పెంపొందించేలా లెనిన్ బాబు ఇదివరకే అనేక కార్యక్రమాలు ద్వారా అవగాహన కల్పిస్తున్నారన్నారు. తనకున్న విజ్ఞానాన్ని, సమాజానికి ఉపయోగపడాలనే సంకల్పంతో నిత్యం తపన పడుతున్న ఆయన సేవలు ఆదర్శనీయమన్నారు. అనేక సామాజిక కార్యక్రమాల ద్వారా సమాజ శ్రేయస్సు,

మిగతా 2లో



## చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలి



**పెనుకొండ జూన్ 20 మనం న్యూస్ :**
జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపడంతో పాటు నేర నియంత్రణలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. శనివారం పెనుకొండలోని ఎన్ గార్డెన్ కన్వెన్షన్ హాల్‌లో జిల్లాలోని అన్ని సబ్‌డివిజన్ల పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ పాల్గొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లాలో నమోదవుతున్న నేరాలు, పెండింగ్ కేసుల పురోగతి, దర్యాప్తు నాణ్యత, నేర నియంత్రణ చర్యలు, ప్రజా భద్రతకు సంబంధించిన అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. పెండింగ్ కేసులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలనిసూచించారు.నిర్దేశితగడువులోపు దర్యాప్తులు పూర్తి చేసి చట్టపరమైన చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, పోక్సో కేసులు, హత్యలు, హత్యాయత్నాలు, ఆస్తి నేరాలు, రోడ్డు ప్రమాదాల కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలతో పటిష్టమైన చార్జిషీట్లు దాఖలు చేసి

మిగతా 2లో



✦ నేర నియంత్రణలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు

✦ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

## రైతన్నకు అండగా...అన్నదాత సుఖీభవ

ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రివర్యులు పేర్కొన్నారు. రైతుల అభివృద్ధి, వ్యవసాయ రంగ బలోపేతం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## విలువలతో కూడిన విద్యతోనే ఆదర్శ సమాజ నిర్మాణం సాధ్యం

అభివృద్ధికి ఆయన పాటుపడుతున్నారన్నారు. మెరుగైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్న లెనిన్ బాబుకు తమవంతు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులను విలువలు కలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించ గలిగితే అంతకంటే గొప్ప ఆస్తి మరొకటి ఉండదన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో, లక్ష్యసాధనతో చదువుకుంటేనే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుని ప్రయోజకులవుతారని పేర్కొన్నారు. చదువుతో పాటు సమాజం పట్ల గౌరవం, బాధ్యత, సేవాభావం కూడా అలవర్చుకోవాలని సూచించారు. మంచి వ్యక్తిత్వంతో ఎదిగి దేశాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాలవ సన్నన్న, మాజీ కన్వీనర్ గిరిమల్లప్ప, సదాశివ,మాజీ సర్పంచ్ నాగరాజు, చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎంపీటీసీ మొండి మల్లికార్జున



**డి. హీరేహాళ్, జూన్ 20 మనంన్యూస్:** మండల పరిధిలోని సోమలాపురం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో రైతులకు వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వ హిం చారు. ఎంపీటీసీ మొండి మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొని విత్తనాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మొండి మల్లికార్జున మాట్లాడుతూ, రైతుల సంక్షేమం మరియు వ్యవసాయాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, వ్యవసాయ సబ్సిడీలు, సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పిం చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొ న్నారు. అన్నదాతలు దేశానికి వెన్నెముకలని, వారి శ్రమ వల్లే ప్రజలకు ఆహార భద్రత లభిస్తోందని అన్నారు. రైతులు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపడు తున్నట్లు వివరిం చారు. రైతులు ప్రభుత్వం అంది స్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని వ్యవ సాయంలోమరింత పురోగతి సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ రైతులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రైతులు కూడా ప్రభుత్వం అం దిస్తున్న విత్తనాలు, వ్యవసాయ సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఎవరిని భయపెట్టేందుకు !?

(మొదటి పేజీ తరువాయి)

మాత్రమే ఇక్కడ అవకాశం కల్పిస్తారన్నది అక్షర సత్యం. అటు ప్రజలు, ఇటు పాలకుల వద్ద పై అధికారులను మెప్పిస్తూ.. సౌమ్యం ప్రదర్శిస్తూ నేర్పరితనం ఉన్నవారు మాత్రమే అత్యధిక కాలం ఇక్కడ పని చేశారని చరిత్ర చెబుతుంది. ఉదా హరణకు ఇటీవల పత్రికలో వచ్చిన కథనాలకు జాయింట్ 2 సబ్ రిజిస్టర్ పద్మను ఎలాంటి విచారణ చేయకుండానే ఆ కుర్చీ నుండి పక్కన పెట్టారు. ఆ ఖాళీ పడ్డ సీటుకు మరొకరిని ఇన్చార్జి ఇవ్వకుండా అర్బన్ సబ్ రిజిస్టర్-1 హేమకు మరింత పెద్ద పీట వేసి రెండింటిని అప్పగించారు. మరి హేమ ఏ తప్పు చేయ కుండానే ఆ కుర్చీలకు న్యాయం చేస్తుందా.. అంటే ఆ పైఅధికారులకే తెలియాల్సి ఉందట. కొందరు నేతలు చెప్పే రిజిస్ట్రేషన్లు తప్పకుండా చేయాలని, చేయకపోతే అక్కడ ఉండనివ్వరన్నది పలువురి వాదన.

సీనియర్ అసిస్టెంట్ ప్రేమేయం ఎంత ?

ఏ భూమైనా.. రిజిస్ట్రేషన్ చేసే ముందు మొత్తం డాక్యుమెంట్‌ను ఓ రైటర్ సక్రమంగా అన్ని పొందపరచి కార్యాలయానికి సమర్పిస్తాడు. ఈ సమర్పించడం సమర్పించడంలోనే సబ్ ఇన్సల్‌తో మొదలైన రిజిస్ట్రేషన్ పత్రాలన్నీ సక్ర మంగా ఉన్నాయా.. లేదా.. అని పరిశీలిం చాల్సింది మాత్రం సీనియర్ అసిస్టెంట్. ఆ కార్యాలయం సంబంధించిన సీనియర్ అసిస్టెంట్ మొత్తం డాక్యుమెంట్లను పరిశీలించిన తర్వాతే.. అది సబ్ రిజిస్టర్ చెంతకు తీసుకెళ్లాలి.

అయితే పాపంపేట భూములకు సంబంధించి అప్పుడు సబ్ రిజిస్టర్‌గా పని చేసిన రమణ రావును మాత్రమే బాధ్యుడిని చేస్తూ సస్పెండ్ చేశారు. పాపంపేట భూముల్లో అసలు తప్పిదానికి కారకులైన కిందిస్థాయి సిబ్బందిని మాత్రం వదిలేశారు. మరి ఈ విషయంపై ఆ మాజీ ప్రజా ప్రతినిధి ఎందుకు ఎక్కడా ప్రస్తావన చేయలేదు. జిల్లావ్యాప్తంగాఎన్నోడబుల్ రిజిస్ట్రేషన్ అవుతున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే కేవలం అర్బన్ సబ్ రిజిస్టర్ కార్యాల యంమాత్రమేఎందుకుటార్గెట్‌చేయాల్సి వస్తుం దన్న దానిపైనే ప్రస్తుతం దుమారం రేగుతుంది. అయితే మాజీ తెలిపిన కొన్ని మాటల్లో కూడా సరైన అవగాహన లేకు ండా మాట్లాడుతున్నాడని అదే కార్యాలయంలోని మరికొందరు కూడా అభిప్రాయంవ్యక్తంచేస్తున్నారు. వాస్తవానికి రమ ణారావ్‌విషయానికివస్తే.. అనంతపురం అర్బన్‌లో



చిత్తూరులో పని చేస్తున్న సబ్‌రిజిస్టర్ రమణరావు (ఫైల్)

పాపంపేట భూముల్లో ఓసారి సస్పెండ్ కాగా, కర్నూల్లో పని చేసి కడపకు బదిలీ అయిన తర్వాత కర్నూలు లోని ఓ డాక్యుమెంట్ విష యంలో సస్పెండ్ అయ్యారు. ఇలా రెండుసార్లు సస్పెండ్ అయిన వ్యక్తిని..నాలుగైదుసార్లు సస్పెండ్ అయ్యాడంటూ వ్యాఖ్యలు చేయడం, ఆయన చిత్తూరులో పని చేస్తూ ఉంటే మదనపల్లి అని చెప్పడం.. అర్బన్ సబ్ రిజిస్టర్ కార్యాల యంలో జరిగిన మొత్తం తప్పిదానికి ఆయన్ను మాత్రమే బాధ్యునిగా చేస్తూ ప్రస్తావించడంపై అదే కార్యాలయంలోని మరికొందరు సబ్ రిజిస్టర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అది కూడా ఏడాది కిందట సస్పెండ్ అయిన వ్యక్తిని,అందుకుసంబంధించిన సంఘ టనను మళ్లీ ఇప్పుడు గుర్తు చేసుకుని బాధితుల పక్షాన పోరాడుతున్నట్లుగా జిల్లా కలెక్టర్‌కు విన్నవిం చడంపై అదే తెలుగుదేశం పార్టీలోని మరి కొందరు తప్పు పడుతున్నారు. కేవలం రమణరావును మాత్రమే పోస్టు ఊస్టింగ్ అయ్యే వరకు వదలబోమని ఆయన చేసిన ప్రతిజ్ఞను కూడా రాజకీయ కోణంలో మరికొందరు నేతలు తప్పుపడుతూ ఉండడం విశేషం. అధికార పార్టీలోని టీడీపీలో జాతీయస్థాయి పదవిలో ఉన్నానని పదే పదే చెప్పుకునే నేత బాధితులకు నిజంగా న్యాయం చేయాలని భావించి ఉంటే, ఏడాది వరకు ఎందుకు సమయం పడుతుందని, ఆ డబుల్ రిజిస్ట్రేషన్‌లను ఎప్పుడో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి, అప్పటి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రద్దు చేయవచ్చు కదా.. అని కూడా మరికొందరు ప్రశ్నిస్తున్నారు.

## నీట్ పరీక్ష నిర్వహణపై దిశ,నిర్దేశం ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

ఆస్కారం రీతిలో పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలక్టర్లు,ఎస్పిలను ఆదేశించారు. ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరీక్ష నిర్వహణను పూర్తిగా పర్యవేక్షించాలని చెప్పారు. పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు వీలుగా సుమారు 1500 మంది పోలీస్,సిఆర్పిఎఫ్ సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షా పత్రాలను ఆయా పరీక్షా కేంద్రాలకు తగిన పోలీస్ భద్రత మధ్య తరలించడం పరీక్ష పూర్తయ్యాక తిరిగి ఆయా జవాబు పత్రాలను స్ట్రాంగ్ రూమ్ కు తీసుకువచ్చి సిసిటివి నిఘా మధ్య భద్రపర్చాల్సి ఉందని దీనిపై కలక్టర్లు,ఎస్పిలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిఎస్ సాయి ప్రసాద్ స్పష్టం చేశారు. నీటి పరీక్ష ఆదివారం మధ్యాహ్నం 2గం.ల నుండి సా.5గం.ల వరకూ నిర్వహించడం జరు గుతుందని ఆయా పరీక్షా కేంద్రాలకు వెలుపల ఇంటర్నెట్ సేవలు నిలిపివేసి నిషేధాజ్ఞలు అమలు చేయాలని ఆదేశించారు. దివ్యాంగులైన అభ్యర్థులకు పరీక్ష వ్రాసేందుకు అదనంగా గంట సమయం ఇవ్వడం జరుగుతుందుని సిఎస్ సాయి ప్రసాద్ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, వర్చువల్ గా జిల్లా ఎస్పీ పీ.జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 21వ తేదీన నీట్ పునఃపరీక్ష ఎన్టీఏ మార్గదర్శకాల మేరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 9 కేంద్రాల్లో నీట్ పునఃపరీక్ష నిర్వహించడం జరుగుతుందని, నీట్ పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని, ఈరోజు కూడా పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తామన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా యోగాంధ్ర కార్యక్రమం, నీట్ పునఃపరీక్ష ఒకేరోజు జరుగుతాయని, ఇందుకు సంబంధించి జాగ్రత్తగా అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. ఎలాంటి లోటు పాట్లు లేకుండా జిల్లాలో నీట్ పునఃపరీక్ష నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీసు సమన్వయంతో ప్రణాళికా బద్ధంగా పటిష్ట బందోబస్తు నిర్వహిస్తామని, ఫ్రిస్కింగ్ నిబంధనల మేరకు చేపడతామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, డ్వామా పీడీ సలీం బాషా, తదితరులు పాల్గొన్నారు.

## చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలి

నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని సూచించారు. కీలక కేసుల దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్ వ్యవస్థలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. దొంగతనాలు, దోపిడీ కేసుల్లో నిందితులను త్వరగా గుర్తించి అరెస్టు చేయడంతో పాటు చోరీకి గురైన ఆస్తులను బాధితులకు తిరిగి అందించే చర్యలు చేపట్టాలని సూచించారు. జాతీయ రహదారులు, ప్రధాన రహదారులపై వాహన తనిఖీలు ముమ్మరం చేసి అనుమానితుల కదలికలపై నిఘా పెంచాలని ఆదేశించారు. నేరాల నివారణ, ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్న ఎస్పీ, ప్రధాన కూడళ్లు, వ్యాపార సముదాయాలు, గ్రామాలు, పట్టణాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిం చాలని,ఆన్‌లైన్‌మోసాలు,సోషల్‌మీడియా మోసా లు, డిజిటల్ ఆర్థిక నేరాలపై గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మట్కా, పేకాట, అక్రమ మద్యం రవాణా, గంజాయి తదితర మాదకద్రవ్యాల విక్రయాలు, రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మద్యం మత్తులో వాహనాలు నడపడం వంటి చర్యలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రాత్రివేళల్లో గస్తీ, పెట్రో లింగ్‌ను మరింత ముమ్మరం చేసి దేవాలయాలు, బ్యాంకులు, ఏటీఎంలు తదితర ముఖ్య ప్రాంతాల్లో భద్రతా పర్యవేక్షణను బలోపేతం చేయాలని సూచించారు. అనంతరం వివిధ నేర కేసుల దర్యాప్తు, నేర నియంత్రణ, ప్రజా భద్రత కార్యక్రమాల్లో విశేష ప్రతిభ కనబరిచిన పోలీసు



అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ప్రశంసాపత్రాలు, నగదు రివార్డులు అందజేశారు. వారిలో గోరంట్ల సీఐ శేఖర్, కదిరి అర్బన్ సీఐ నారాయణరెడ్డి, ధర్మవరం వన్‌టౌన్ సీఐ రెడ్డప్ప, కదిరి రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి, హిందూపురం వన్‌టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు, సీకేపల్లి ఎస్ఐ సత్యనారాయణ తదితరులు ప్రశంసలు అందుకున్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీలు అంకిత సురాన ఐపీఎస్, కె.వి. మహేష్, డీఎస్పీలు నరసింగప్ప, శివనారాయణస్వామి, ఎస్బీ సీఐ వెంకటేశ్వర్లు, డీసీఆర్బీ, డీటీఆర్బీ, సైబర్ సెల్ సీఐలు నరేందర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, గోపీనాథ్ రెడ్డి, జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# గుత్తి కోటపై ఘనంగా "యోగాంధ్ర" కార్యక్రమం

- అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ
- జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్ పాల్గొని యోగాసనాలు



**గుత్తి, జూన్ 20 మనం న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "యోగాంధ్ర2026" కార్యక్రమంలో భాగంగా గుత్తి కోటలోని గుర్రపుశాల వద్ద శుక్రవారం ఉదయం యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, జిల్లా టూరిజం అధికారి ఓబులమ్మ, యోగాంధ్ర జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ లాల్య నాయక్ తదితరులు పాల్గొని యోగాసనాలు వేశారు,పర్యాటక ప్రాంతాలపై అవగాహన పెంచడమే లక్ష్యంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ, అంతర్జాతీయయోగా దినోత్సవం సందర్భంగా చారిత్రక, పర్యాటక ప్రాధాన్యం కలిగిన గుత్తి కోటలో "యోగాంధ్ర"కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై ప్రజలకు మరింత అవగాహన కలుగుతుందన్నారు. గతంలో దివ్యాంగ యోగా, తాడిపత్రిలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద యోగా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 50 పర్యాటక ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు, నిర్వహించినట్లు తెలిపారు, జిల్లా టూరిజం అధికారి ఓబులమ్మ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 50 పర్యాటక ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుత్తి కోటలో యోగా నిర్వహించడం ద్వారా ఈ చారిత్రక ప్రాంతానికి మరింత గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన అధికారులకు, యోగా మాస్టర్లకు, పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యోగా మాస్టర్లు అందరి చేత యోగా దే సంకల్పప్రతిజ్ఞచేయించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డుఛైర్మన్వెంకటశివుడు యాదవ్‌లకు మున్సిపల్ కమిషనర్జబ్బర్మియాశాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి సత్కరించారు.పలువురు అధికారులు, విద్యార్థుల మరియు గుంతకల్లు ఆర్డీఓ ఆర్‌బీఎస్‌కే శ్రీనివాస్, మెప్మా పీడీ విశ్వజ్యోతి, మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, తహసీల్దార్ పుణ్యవతి, ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ తిరుపతి నాయుడు, యోగా మాస్టర్లు తిప్పయ్య, నాగమణి, కళావతి, కృష్ణయ్య, రామకృష్ణ, ఎంపీడీవో, ఎంఈవో, గుత్తి కోటపరిరక్షణసమితివ్యవస్థాపకుడువిజయ భాస్కర్, మెప్మా టెక్నికల్ ఎక్స్‌పర్ట్ భవాని, వివిధ శాఖల అధికారులు,విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రతే ... మన ఆరోగ్యం శ్రేయస్కరం



**కుందుర్పి జూన్ 20 మనం న్యూస్ :**
గ్రామ పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే మన ఆరోగ్యాన్ని ప్రజలంతా ఆరోగ్య జీవనం సాగించవచ్చుని, ఆదిశగా ముందుకు పయనిద్దామని కుందుర్పి ఎంపిడిఓ , లక్ష్మీ శంకర్ పేర్కొన్నారు.శనివారం మండల కేంద్రమైన కుందుర్పిలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర థీమ్ ప్లాస్టిక్ రహిత పాలన మరియు విపని అనే కార్యక్రమంలో భాగంగా మూడో శనివారం గ్రామంలో పరిసరాల పరిశుభ్రత పైన అవగాహన కల్పించి జన జాగృతి చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ, లక్ష్మి శంకర్ మాట్లడుతూ . మండల కేంద్రంలో ప్రతి షాప్ యజమాని దగ్గరకు వెళ్లి ప్లాస్టిక్ కవర్లు అమ్మకూడదని ప్లాస్టిక్ నిషేధించాలని ఈదినం నుండి అమలు తీసుకురావాలని ఎంపీడీవో కోరారు. ప్లాస్టిక్ వాడటం వలన మన ఆరోగ్యంచెడిపోతుందని,ఆదిహానికరమైన, ప్లాస్టిక్ను దాని తినడం వల్ల కూడా పశువుల ఆరోగ్యం కూడా హానికరంగా మారుతుందని పేర్కొన్నారు. అనంతరం గురుకుల పాఠశాలల్లో పచ్చని మొక్కలు నాటారు. ఆ మొక్కల సంరక్షణ కూడా ప్రతి ఒక్క విద్యార్థికి బాధ్యత ఇచ్చామన్నారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త,పొడి చెత్త వేరు వేరుగా తీసుకొని వచ్చి చెత్త నుండి సంపద తయారి కేంద్రము యస్, డబ్ల్యూ పిసి, షేడ్ కూ తీసుకొచ్చి వాటికి సంబంధించిన తొట్టిలలో వేసి వర్మీకంపోస్టు తయ్యారు చేసుకోవచ్చు అని తెలిపారు . గ్రామ పెద్దలు సిబ్బందితో పరిసరాలు పరిశుభ్రతతోనే మన ఆరోగ్యాన్ని మనం రక్షించే బాధ్యత ఎంతైనా అవసరం కలదని ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలోని సామూహిక పరిశుభ్రత పరిశీలించి అక్కడ ఉన్న అపరిశుభ్రత కల చెత్తను తీసివేయించారు. పరిసరాల పరిశుభ్రత గురుంచి అవగాహన కల్పించారు. అదేవిధంగా ఇంటింటికి వెళ్లి కొన్ని ప్రదేశాలలో పరిశుభ్రత పరిశీలించారు. కాగా ఎంపిడిఓలక్ష్మిశంకర్మండలవిద్యాధికారి, తిప్పే స్వామి, మండల ఆర్డబ్ల్యూఎస్, యస్, ఇంజనీర్, శ్రీనివాస్‌కుమార్, మండల సబ్ ఇన్స్పెక్టర్, మహేష్ ,గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ , వారి సిబ్బంది ఉపాధిఏపీవో,మురళి,పంచాయతీఅభివృద్ధి అధికారి,యల్లక్క ,స్వచ్ఛభారత్, యంఆర్‌సి , నాగేంద్ర, టెక్నికల్ అసిస్టెంట్ ఈశ్వరమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్, అనిల్ కుమార్ , కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్, వై ,బి,ఓబయ్య, మాజీ కోఆప్షన్ నెంబర్, తాహీర్ భాషా ,కుందుర్పి మండలి చెరువు అధ్యక్షుడు, రామ్మూర్తి నాయుడు, ఉపాధ్యక్షులు, లోకేష్, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ ,శివలింగప్ప, సీనియర్ నాయకులు, బేల్దారి ,వెంకటేష్, బేల్దారి నారాయణప్ప, డీలర్ నరసింహమూర్తి, మాజీ డీలర్ శేఖర్ ,తెలుగు యువత నాయకుడు, సత్యనారాయణ నరేష్ ,శ్రీనివాస్ నాయుడు, ఉపాధి సిబ్బంది ,పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# పెనుకొండలో జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ




**పెనుకొండ జూన్ 20 మనం న్యూస్ :**
పెనుకొండ పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలను, సేవా కేంద్రాలను జిల్లా వైద్యాధికారి డా. ఫైరోజా బేగం శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవల నాణ్యతపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రతి ఉద్యోగికి నిర్దిష్ట బాధ్యతలను అప్పగించిందని గుర్తుచేశారు. ఆ బాధ్యతలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో, క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆమె ఆదేశించారు. అనంతరం పెనుకొండ పట్టణంలోని సాయి కాలేశ్వర్ ఆశ్రమంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి శస్త్రచికిత్స కేంద్రాన్ని డా. ఫైరోజా బేగం సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఆపరేషన్ థియేటర్, వార్డులను పరిశీలించి, చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు. ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పెనుకొండ యుపిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డా. రీహానా బానుకు ఆమె స్పష్టమైన సూచనలుచేశారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యాధికారితోపాటుపెనుకొండయూపిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డా. రీహానా బాను, ఆరోగ్య సిబ్బంది జనార్ధన్ రెడ్డి ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా సాకే సాయికిరణ్ నియామకం



**ధర్మవరం అర్బన్ జూన్ 20 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన సాకే సాయికిరణ్‌ను వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించిన సందర్భంగా పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిను శాలువా, పూల బొకేతో సత్కరించి స్వీట్లు తినిపించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ సంయుక్త కార్యదర్శి దేవరకొండ రమేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చౌడప్ప,సాకేవెంకటేష్,కునుతూరు గోపాల్, పి. కుళ్లయప్ప, పి. శ్రీని వాసులు, ఎ.నారాయణరెడ్డి, పి.లక్ష్మీనారాయణ, సాకే శ్రీనివాసులు, దాసరి యుగంధర్, గుట్టూరురమేష్,చైతన్యరెడ్డి, నామాల రామాంజనేయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవరకొండ రమేష్ మాట్లాడుతూ, ఎరుకుల (ఎస్టీ) వర్గాలకు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో సముచిత ప్రాధాన్యం కల్పించడంలో కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కృషి చేశారని పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించి, రానున్న ఎన్నికల్లో ధర్మవరం నియోజకవర్గంలో కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# ఘనంగా ఫాథర్స్ డే వేడుకలు







**ధర్మవరం జూన్ 20,మనంన్యూస్:** పట్టణంలోని సాయినగర్‌లో గల సూర్య హై స్కూల్లో ఫాథర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ నరేంద్రబాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గాలిపటానికి దారం ఎలా దిశానిర్దేశం చేస్తుందో, అదే విధంగా తండ్రి కూడా తన కష్టాలను బయటకు తెలియనీయకుండా కుటుంబానికి మార్గదర్శకుడిగా నిలుస్తాడని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం తండ్రులు చేసేత్యాగాలుఅమూల్యమైనవనిఅన్నారు.వేడుకల్లోభాగంగా పలువురు తండ్రులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. విద్యార్థులు తండ్రుల పట్ల తమ ప్రేమ, గౌరవాన్ని వ్యక్తం చేస్తూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ విజయలక్ష్మితో పాటుగీత,కరుణాకర్,సాయిప్రియ, సునీత, జ్యోతి, పద్మ, జాహ్నవి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

# యోగాసనాలతో ఆరోగ్య స్ఫూర్తి...

**ధర్మవరం అర్బన్, జూన్ 20, మనంన్యూస్ :** ధర్మవరం పట్టణంలోని జీవానంద పాఠశాలలో విద్యార్థులు శనివారం ఉత్సాహంగా యోగాసనాలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ యోగాసనాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ, విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడేందుకు యోగా ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ప్రతిరోజూ కొంత సమయంయోగాభ్యాసానికికేటాయించాలనిసూచించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని యోగాసనాల ప్రాముఖ్యతను చాటిచెప్పారు.



# కొలువైన కుళ్లాయిస్వామి



**నార్పల జూన్ 20 మనంన్యూస్** : గూగూడు కుళ్లాయిస్వామి శనివారం కొలువయ్యాడు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయం నందు కుళ్లాయి స్వామితో పాటుఇతరపీర్లను కూడానిలిపారు.కుళ్లాయిస్వామిని దర్శనంచేసు కోవ దానికి భక్తాదులకుఉదయం 6గంటలనుండిరాత్రి 9గంటలవరకుదర్శిం చుకోగలరని ఆలయఅధికారులుతెలిపారు.ఆదివారం రోజున కుళ్లాయి స్వామికి నిత్య పూజ నివేదన ఉంటుందని ఆలయ ప్రధాన అర్చకులు హుస్సేన్ అప్ప తెలిపారు.

## కర్నాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులు బికె హరిప్రసాద్ మాజీ సిఎం సిద్దరామయ్యలకు శుభాకాంక్షలు

– కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి





**మడకశిర,జూన్ 20,మనంన్యూస్:** కర్నాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి నూతన అధ్యక్షులుగా నియమితులైన బికె హరిప్రసాద్ కు కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి శుభాకాంక్షలు తెలియ జేశారు. బెంగళూరు నగరంలోని కెపిసిసి అధ్యక్షుడిని శనివారం అయన మర్యాద పూర్వకశీగా కలసి పూలబొకేనందించి హృదయ పూర్వక అర్ధిక ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు.గతంలో కెపిసీసీ అధ్యక్షులుగా ఉన్న డికె శివకుమార్ కర్నాటక రాష్ట్ర 25వ కొత్త ముఖ్యమంత్రిగా డికెసి పదవి బాధ్యతలను చేపట్టిన విషయం తెల్సిందే.ఈ నేపథ్యంలో నూతన కెపిసీసీ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ అధిష్టం ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బికె హరిప్రసాద్ ను నియమించిన విషయం తెల్సిందే.అదేవిదంగా కర్నాటక మాజీ సిఎం సిద్దరామయ్యను కూడా రఘువీరారెడ్డి మర్యాదపూర్వకంగా కలసి పూలబొకేనందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియ జేశారు.అనంతరం వారు ప్రతుత తాజా రాజకీయ పరిస్థితులు,ప్రజల సమస్యలు,కాంగ్రెస్ పార్టీ బలోపేతం,దేశ,రాష్ట్ర రాజకీయ పరిణామాలు తదితర ముఖ్యమైన విషయాలు పట్ల వారు సుదీర్గంగా చర్చించిన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెల్సింది.

## ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి మండల కన్వీనర్ సయ్యద్ నిసార్



**లేపాక్షి, జూన్ 20, మనంన్యూస్**: భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల కచ్చితత్వాన్ని నిర్ధారించడానికి మరియు అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా చేర్చడానికి చేపట్టిన (ఎస్ఐఆర్) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగాలేపాక్షి మండలం బిసలమానేపల్లి పంచాయతీ వెంకటాపురం మరియు ఓబులాపురం గ్రామాలలో జరుగుతున్నటువంటి ఎస్ఐఆర్ కార్యక్రమంలో లేపాక్షి మండలం వైయస్సార్సీపి మండల కన్వీనర్ సయ్యద్ నిసార్, మండల నాయకులు భాస్కర్ రెడ్డి, లోకనాథ్ రెడ్డి, మహేష్,హరి,మూర్తి మరియు మండల నాయకులు పాల్గొనడం జరిగింది.

# ప్రతి రైతు ఖాతాలో అన్నదాత సుఖీభవ నిధులు జమ..



– రైతులకు అండగా కూటమి ప్రభుత్వం – వడ్డే సిమెంట్ పోలన్న

**అనంతపురం, జూన్ 20 మనం న్యూస్ :** రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులకు ఇచ్చిన హామీలను పూర్తి చేస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న పేర్కొన్నారు.పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతుల ఖాతాల్లో రూ.3,125 కోట్ల నిధులను నేరుగా జమ చేయడం రైతుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకివచ్చినరెండేళ్లలో అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తూ ప్రతి వర్గానికి న్యాయం చేస్తోంద న్నారు. ముఖ్యంగా రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో పీఎం కిసాన్‌తో పాటు అన్నదాత సుఖీభవ నిధులను అందిస్తూ డబుల్ సర్కార్ ద్వారా రైతులకు మరింత భరోసా కల్పిస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా రైతుల అభ్యున్నతికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్న ప్రభుత్వం తెలుగు దేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వమేనని వడ్డే సిమెంట్ పోలన్న స్పష్టం చేశారు.

# జిరిగేపల్లి శ్రీ అమ్మాజీ మాత దేవాలయం అభివృద్ధికి విరాళం

■ దాతలు శ్రీమతి జయమ్మ కరియన్న కుటుంబ సభ్యులు ■ ఘనంగా సన్మానించిన దేవాలయం ప్రధాన అర్చకులు మారన్న స్వామి

**రొళ్ల,జూన్ 20,మనంన్యూస్:** రొళ్ల మండలం,మల్లినమడుగు పంచాయతీ జిరిగేపల్లి గ్రామంలో వెలసిన కుంచిటివక్కలిగర జిరిగేరవర గోత్రంనకు చెందిన ఇంటి దేవత శ్రీ అమ్మాజీ మాత దేవాలయం అభివృద్ధికి తమవంతు బాధ్యతగా గుడిబండ మండలం,హిరేతుర్పి గ్రామానికి చెందిన శ్రీమతి జయమ్మ కరియన్న కుటుంబ సభ్యులు రూ 50,101విరాళంగా చెక్ అందజేశారు.ఈ సందర్భంగా జిరిగేపల్లిలోని శ్రీ అమ్మాజీ మాతకు వారు ప్రత్యేక పూజలు జరిపించి,మహా మంగళ హారతి తీర్ధ ప్రసాదం స్వీకరించారు.విరాళం చెక్కును వారు దేవస్థానం ప్రధాన పూజారప్ప మారన్నస్వామికి అందజేశారు. దాతలకు పూజారప్ప శాలువా కప్పి,పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.దీవించి ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో దాతలు శ్రీమతి జయమ్మ కరియన్న లతో పాటు కుమారులు ప్రొపెషర్ డాక్టర్ హరీష్ కుమార్,శ్రీమతి వైఎన్ నిర్మల,ఎచ్ కె లోకేష్ కుమార్,ఎచ్ కె శశి కుమార్,ఎచ్ కె రంగనాథ్ తదితరులు భక్తులు పాల్గొన్నారు.



# రజకులంతా ఏకతాటపై నిలబడదాం..

■ రజకుల అభివృద్ధి సంక్షేమం వైసీపీతోనే సాధ్యం ■ వైసిపి రజిక ఆత్మీయ సమావేశంలో సీఈసీ సభ్యులు మీసాల రంగన్న

**అనంతపురం, జూన్ 20, మనంన్యూస్ :** వెనుకబడిన రజక కులస్తుల అభివృద్ధి, సంక్షేమం కోసం అందరూ ఏకతాటిపై నిలబడి ముందుకు సాగాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ సభ్యులు మీసాల రంగన్న పిలుపునిచ్చారు. శనివారం తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో రజక ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు కాశయ్య, సిఈసి సభ్యులు మీసాల రంగన్న, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ యాదవ్, బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్, అన్ని జిల్లాల రజక నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఇసి సభ్యులు మీసాల రంగన్న మాట్లాడుతూ.. వెనుకబడిన రజక కులస్తుల అభివృద్ధి సంక్షేమం రాజకీయ ప్రాధా న్యత కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో అందరం కలిసి ఒక తాటిపై నిలబడిగతంలోజరిగినటువంటితప్పులను సరిదిద్దుకుని భవిష్యత్తులో మన కులాల యొక్క నాయకత్వాన్ని క్రియాశీలకంగా పెంచుకుంటూ ఒక నిర్మాణా త్మకమైనపాత్రను పోషించుకుంటూ రజకుల సంక్షేమం కోసం అందరం కలిసి పని చేయాలని సూచించారు. యువతను ప్రోత్సహిస్తూ, సామా జికంగా, ఆర్థికంగా ఎదిగేలా ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. రజకుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడుతూ నిర్మాణాత్మక పాత్ర పోషిద్దామని మీసాలరంగన్నపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనాల హరి, మాజీ కార్పొరేటర్ శ్రీనివాసులు, రజక విభాగం జిల్లా అధ్యక్షులు నారాయణస్వామి పాల్గొన్నారు.




# ప్లాస్టిక్ నిర్మూలన, స్వచ్ఛ గ్రామాల ఏర్పాటు ప్రజలందరి బాధ్యత

■ ప్రసన్నాయనపల్లిలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ ■ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 20 మనంన్యూస్ :** ప్లాస్టిక్ నిర్మూలన స్వచ్ఛ గ్రామాల ఏర్పాటు ప్రజలందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అనంతపురం రూరల్ లోని ప్రసన్నాయనపల్లి గ్రామంలో "ప్లాస్టిక్ రహిత సమాజం మరియు ఆపరేషన్ క్లీన్ స్వీప్" అనే థీమ్ తో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అక్కడ సంపద తయారీ కేంద్రంలో తయారైన వర్మీ కంపోస్టును అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా గ్రామంలోని రైతులకు అమ్మకాలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా గ్రామంలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు చెత్త సేకరణకు వారు వెళ్లే సమయాన్ని తెలియజేస్తూ



షెడ్యూల్ ఏర్పాటు చేయాలన్నారు.అనంతరం ప్లాస్టిక్ రహిత సమాజం అనే అంశంపై మహిళలతో నిర్వహించబడిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్లాస్టిక్ నిర్మూలనలో, వాడకం తగ్గించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆ తర్వాత ర్యాలీ ద్వారా సచివాలయం వద్దకు వచ్చి అక్కడ జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఈరోజు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలో కూడా 200 మొక్కలు చొప్పున నాటాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తదనంతరం నిర్వహించిన సమావేశంలోజిల్లాకలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలన అనేది ఒకరి చేత కాదని, మహిళలు, ప్రజలు అందరూ కలిసికట్టుగా కృషి చేస్తూ ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రయత్నం చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు చాలా శక్తివంతమైన పాత్ర పోషించాలని, ప్లాస్టిక్ నిర్మూలనకు విశేషంగా కృషి చేయాలని, ఎవరు కూడా ప్లాస్టిక్ ఉపయోగించరాదని, వాడకాన్ని క్రమక్రమంగా తగ్గించి పూర్తిగా నిర్మూలించాలన్నారు.ఈసందర్భంగాజిల్లాకలెక్టర్ ప్రసన్నాయనపల్లి గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని మహిళలకు సూచించగా, వారు కూడా రెండు నెలల లోపు గ్రామంలో ప్లాస్టిక్ వాడకం నిర్మూలిస్తామని మహిళలు తెలిపారు. ఆ తర్వాత స్వచ్ఛఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞను జిల్లా కలెక్టర్ అందరి చేత చేయించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించి, మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో విజయలక్ష్మి, డిపిఓ నాగరాజు నాయుడు, ఎంపిడిఓ, స్వయం సహాయక సంఘాల మహిళలు, పాల్గొన్నారు.

# ఘనంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ తొలి విడత నగదు విడుదల





**పెనుకొండ జూన్ 20 మనంన్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద రైతు కుటుంబాలకు తొలి విడత ఆర్థిక సాయం విడుదల కార్యక్రమం శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వర్చువల్ విధానంలో రైతుల ఖాతాల్లో నేరుగా నిధులను జమ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి రైతు కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం రూ.2,000, రాష్ట్ర ప్రభుత్వం రూ.5,000 కలిపి మొత్తం రూ.7,000 ఆర్థిక సహాయాన్ని అందించింది. రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య మరియు రాష్ట్ర సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణప్ప ఆధ్వర్యంలో పెనుకొండ మండల రెవెన్యూ డివిజనల్ కార్యాలయం భువనవిజయం సభా మందిరంలో నియోజకవర్గ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ప్రసంగాలను వివిధ మండలాల నాయకులు, అధికారులు, రైతులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టీవీల ద్వారావీక్షించారు. అలాగే, ఏపీసిఎన్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ స్టాల్‌ను కార్యక్రమానికి హాజరైన నాయకులు, రైతులు ఆసక్తిగా సందర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద పెనుకొండ నియోజక



వర్గంలోని అన్ని మండలాల్లో మొత్తం 42,503 మంది రైతు కుటుంబాలకు రూ.28.64 కోట్ల మేర లబ్ధి చేకూరనుందని తెలిపారు. అనంతరం ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం 40 శాతం రాయితీతో అందిస్తున్న విత్తన వేరుశనగ పంపిణీ కార్యక్రమాన్ని రైతుల సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం డైరెక్టర్ శ్రీనివాసులు, పట్టణ కన్వీనర్ శ్రీరాములు యాదవ్, మండల కన్వీనర్ ప్రసాద్, రొద్దం మండల కన్వీనర్ నరహరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ రామకృష్ణప్ప, సోమందేపల్లి మండల కన్వీనర్ వెంకటేశు, మాజీ ఎంపీటీసీ క్రిష్టప్ప, వ్యవసాయ అధికారులు కే.సి. చందన, విజయభారతి, సంజీవ్ కుమార్, ప్రభాకర్ నాయక్, రాంప్రసాద్, ఓబులేసు, రవిచంద్ర రాజు, వివిధ మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు, ఏపీసీయన్ఎఫ్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతన్నల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం

■ అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకాలను సద్వినియోగం చేసుకోండి ■ ఎమ్మెల్యే టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎం ఎస్ రాజు



**రొళ్ల,జూన్ 20,మనంన్యూస్:** రైతన్నల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే కూటమి ప్రభుత్వ ద్యేయమని ఎమ్మెల్యే,టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ తెలిపారు. మండల కేంద్రంలో మాజీ జడ్పీటీసీ వ్యవసాయ క్షేత్రంలో శనివారం ఎమ్మెల్యే తో పాటు రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు డాక్టర్ డి.శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మీ నారాయణ,రాష్ట్ర కుంచిటి వాక్కాలిగసాధికారత కన్వీనర్ వీఎం పాండు రంగప్ప,మార్కెట్ యార్డ్ చైర్మన్ బి ఎస్ గురుమూర్తి నియోజక వర్గంలోని మండల వ్యవసాయశాఖ అధికారులు,ప్రజా ప్రతి నిధులతో కలసి అన్న దాత సుఖీభవ,పిఎం కిసాన్ నిధులు రెండు కలసి రూ 7వేలు నగదును రైతు బ్యాంకు ఖాతాల్లోకి జమా చేసే నిమిత్తం చెక్ ను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూమడకశిర నియోజక వర్గంలోని 43,300 మంది రైతులకు గానుమొత్తం రూ. 29,13,00,000/- (రూ. 29.13 కోట్లు) నగదును రైతు బ్యాంకు ఖాతాల్లోకి జమా అయ్యేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతులకు అందుతున్న ఈ ఆర్థిక సహాయం వారి జీవనోపాధికి మరింత బలాన్ని చేకూరుస్తుందని అయన తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతన్నల కళ్ళల్లో సంతోషం చూడాలన్నదే కూటమి ప్రభుత్వ ద్యేయంగా సిఎం,పిఎం, మంత్రులు పాటుపడుతున్న విషయం తెల్సిందే నని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు వడ్డే తిమ్మప్ప,మంజునాథ్,వీరనరేష్,నాగరాజు,ఏఇఓలు,రైతు సేవా కేంద్రం అధికారులు, మండల కన్వీనర్లు,సింగిల్ విండోప్రెసిడెంట్లు, టిడిపి జనసేన,బిజెపి శ్రేణులు, నాయకులు,రైతులు అత్యధికంగా పాల్గొన్నారు.



# మలేరియా కేసుతో అప్రమత్తమైన వైద్య సిబ్బంది

వైఎస్సార్ కాలనీలో ఇంటింటి జ్వర సర్వే, ఫోకల్ స్ప్రే



**ధర్మవరం అర్బన్ జూన్ 20 మనం న్యూస్ :** ధర్మవరం డివిజన్ పరిధిలోని ఎల్‌సీకే పురం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల వైఎస్సార్ కాలనీలో మలేరియా పాజిటివ్ కేసు నమోదుకావడంతో వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తమయ్యారు. లోకేష్ (26), లక్ష్మణరావు కుమారుడికి మలేరియా పీఎఫ్ పాజిటివ్‌గా నిర్ధారణ కాగా, ప్రస్తుతం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో యూపీహెచ్‌సీ వైద్యాధికారి జయంతి కుమార్, మలేరియా సబ్ యూనిట్ అధికారి జయ రాం నాయక్ ఆధ్వర్యంలో మలేరియా అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, సీహెచ్‌వోలు, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది కలిసి ఇంటింటి జ్వర సర్వే నిర్వహించారు. కాలనీలోని సుమారు 150 ఇళ్లలో ఏసీఈఎం 5 శాతం ఫోకల్ స్ప్రే చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ జయంతి కుమార్ మాట్లాడుతూ, కాలనీలో మలేరియా కేసు నమోదైన నేపథ్యంలో ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నీటి నిల్వలు ఉండే తొట్టెలు, డ్రమ్‌లు తదితరాలను వారానికి ఒకసారి శుభ్రం చేయడం ద్వారా దోమల లార్వా పెరుగుదలను అరికట్టవచ్చని తెలిపారు. తద్వారా మలేరియా, డెంగీ, చికున్‌గున్యా వంటి వ్యాధులను నివారించవచ్చన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారిజయరాంనాయక్‌మాట్లాడుతూ, మలేరియా వ్యాధి వ్యాప్తి, నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. సిబ్బంది ద్వారా దాదాపు 200 మంది నుంచి రక్త నమూనాలు



సేకరించి పరీక్షలకు పంపినట్లు చెప్పారు. మలేరియా లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకుంటే ఎలాంటి ప్రమాదం ఉండదని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకంగా మారే అవకాశంఉందనిహెచ్చరించారు. మలేరియా అసిస్టెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ, ఇంటి పరిసరాల్లో పడేసిన కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ డబ్బాలు, చిన్న పాత్రల్లో నీరు నిల్వ ఉండడం వల్ల దోమల లార్వా పెరిగి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. ప్రజలుఅలాంటివస్తువులనుతొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

# విధులలో ప్రతిభ కనబరిచిన సి కే పల్లి ఎస్ఐ సత్యనారాయణ

ఎస్పీ సతీష్ కుమార్ చేతులమీదుగా ఉత్తమ ప్రతిభ అవార్డు



**చెన్నేకొత్తపల్లి జూన్ 20 మనంన్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణ,నేర నియంత్రణ , ప్రజా భద్రత , రామగిరి పోలీస్ సర్కిల్ లో ఉన్న రామగిరి,చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల క్రీడాకారులతో ఇటీవల నిర్వహించిన ఫ్రెండ్లీ పోలీసింగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ , సి కె పల్లి మండల కేంద్రము జాతీయ రహదారి వద్దనున్న వాల్మీకి విగ్రహం వద్ద , న్యామద్దల రోడ్డు కూడలి నందు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమం ఎన్ ఎస్ గేటు ప్రభుత్వ ఆసుపత్రి నందు గర్భిణీ స్త్రీలకుఅన్నదాన కార్యక్రమములునిర్వహించడంతో గుర్తింపు పొందిన స్థానిక ఎస్సై సత్యనారాయణ కు పెనుకొండ లోని ఎన్ గార్డెన్ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని సబ్ డివిజన్లు పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశం లో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ చేతులు మీదుగా చెన్నేకొత్తపల్లి ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న సత్యనారాయణ కు ఉత్తమ ప్రతిభ ప్రశంస పత్రము అందుకున్నారు.

# ఓటరు జాబితా పరిశీలనపై అవగాహన

**ధర్మవరం అర్బన్ జూన్ 20 మనంన్యూస్ :** ఓటరు జాబితా పరిశీలన (వోటర్ వెరిఫికేషన్) కార్యక్రమాన్ని కనగానపల్లి మండలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ఓటరు వివరాల పరిశీలన ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, తప్పులు ఉన్నట్లయితే సవరించుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుప్రాముఖ్యతనువివరిస్తూఎన్నికలప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనిపిలుపునిచ్చారు. కార్యక్రమంలోతెలుగుదేశం నాయకులు ములుగూరు సంజీవరాయుడుపలువురుఅధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# నిడగల్లు శ్రీ యోగా లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

– దేవస్థానం ప్రధానఅర్చకులు హరీష్ బట్టర్

**అమరాపురం,జూన్ 20,మనంన్యూస్:** అతి పురాతనమైన నిడగల్లు క్షేత్రం కొండలో వెలసిన శ్రీ యోగా లక్ష్మీనరసింహ స్వామి వారికి జేష్ఠ మాసం తొలి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవస్థానం ప్రధాన అర్చకులుహరీష్‌బట్టర్‌తెలిపారు. ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు జరిపి కుంకుమర్చనలు,పంచామృతాభిషేకం,ప్రత్యేక అలంకరణ చేసి నైవేద్యం సమర్పించి మహామంగళహారతినిచ్చి,భక్తులకుతీర్థప్రసాదం వితరణ చేసారు. స్వామి వార్ల ఉత్సవ మూర్తులను పల్లకిలో కూర్చుండబెట్టి భక్తులు గర్భాలయం చుట్టూప్రదిక్షణలు చేసిభక్తులు తమ మొక్కు బడులు తీర్చుకున్నారు. దేవస్థానం అభివృద్ధికమిటి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న దానోహం చేపట్టారు. ఈ కార్యక్రమంలోఈ ప్రాంతవాసులే కాకఉమ్మడిఅనంతపురం జిల్లా,కర్ణాటక లోని వివిధ ప్రాంతాలకు చెందిన బక్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## నేమకల్లు అంజన్నను దర్శించుకున్న వైసీపీ సమన్వయ కర్త మెట్టు



**బొమ్మహాల్ జూన్ 20 మనంన్యూస్:** మండలంలోని ఎంతో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రమైన నేమకల్లు గ్రామంలో వెలిసిన ఆంజనేయస్వామి ని శనివారం సందర్శించి వైసీపీ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలుఅభిషేకాలునిర్వహించారు.స్వామివారినిదర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. రాష్ట్ర వైఎస్ఆర్సిపి సంయుక్త కార్యదర్శి రాజ్ కుమార్, సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అంపారెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ విభాగం జనరల్ కార్యదర్శి పరమేష్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు కలేకుర్తి జయరాంరెడ్డి,మండలకన్వీనర్ ఆర్, రామాంజనేయులు, మాజీ సర్పంచ్ కోటి రెడ్డి,హైస్కూల్‌చైర్మన్ రాజా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుళ్లాయి స్వామి ఉత్సవాల్లో భక్తులు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై సాగర్



**నార్పల జూన్ 20 మనం న్యూస్ :** గూగూడు కుళ్లాయి స్వామి ఉత్సవాల నేపథ్యంలో భక్తులు, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సైసాగర్‌సూచించారు. ఉత్సవాలకు వివిధ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో చిన్న పిల్లలను తప్పనిసరిగా పర్యవేక్షణలో ఉంచుకోవాలని, కుటుంబ సభ్యులు వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయనసూచించారు.బంగారం, నగదు వంటి విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని, అనవసరంగా ప్రదర్శించకుండా ఉండాలని చెప్పారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని భక్తులకు విజ్ఞప్తిచేశారు.వాహనదారులు అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపకుండాజాగ్రత్తగాప్రయాణించాలని ఎస్సై సాగర్ హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, వేగ పరిమితిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఉత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్తు, గస్తీ ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. భక్తుల భద్రతే ప్రధాన లక్ష్యమని, ఉత్సవాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరగేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్సై సాగర్ కోరారు.

## వ్యక్తిగత పరిశుభ్రతను పాటించండి... ఆరోగ్యంగా జీవిద్దాం



**బొమ్మనహాల్ జూన్ 20 మనంన్యూస్ :** మండలంలోని బండూరు గ్రామంలో డయేరియా(అతిసారా ) వ్యాధి పై అవగాహన కార్యక్రమం ను నిర్వహించారు.ఈ మేరకు వ్యక్తి గత పారిశుధ్రత పై పలు జాగ్రత్తలను వెల్లడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపిల్లలు 6 నెలలు నుంచి 5 సంవత్సరాల పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్త లు అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. దూరం తో పాటు చేతులు శుభ్రం చేసుకునే అలవాటు చేసుకొని భోజనం తినే ముందు మాలమూత్ర విసర్జన తర్వాత చేతులు పరిశుభ్రం చేసుకోవాలని సూచించారు. జింక్ మాత్రలు ఓ ఆర్ ఎస్ ద్రావణం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించారు ప్రతిఒక్కరు నీళ్లు కాంచి చల్లర్చి తాగాలని వంట చేసాక ఈగలు వాలకుండా పాత్రలపై మూతలు పెట్టుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఆరోగ్య కార్యకర్తలు గోవర్ధన్ ,రమాదేవి, అంగన్వాడీ కార్యకర్త వనజాక్షి, ఆశ కార్యకర్త శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

- 1950నాటి రాష్ట్రపతి ఉత్వర్వులను రద్దుపరచాలి
- రాజ్యాంగ స్ఫూర్తికి సుప్రీం కోర్టు తీర్పును పునఃసమీక్షించాలి
- 24న ఎన్జీవో హోమ్ లో రౌండ్ టేబుల్ సమావేశం
- వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్

**అనంతపురం, జూన్ 20, మనంన్యూస్ :** ఎస్సీలు క్రైస్తవ మతాన్ని స్వీకరించడం వల్ల వారికున్న ఎస్సీ హోదా గుర్తింపు రద్దు అవుతుందని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలని తెలియజేశారు. దేశంలో అన్ని కులల్లో కొంతమంది క్రైస్తవ మతాన్ని స్వీకరించారు. అందులో ఓసి బీసీ కులాలు క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే వారి కుల హోదా రద్దు లేదు, కేవలం దళితులు క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే వారి కులహోదా రద్దు అనేది కేంద్ర బీజేపీ ప్రభుత్వం కుట్రలో భాగమే అని భావి



స్తున్నామన్నారు. దళితులకు రిజర్వేషన్లు రాజ్యాధికారంకు దూరం చేయడమే కేంద్ర బీజేపీ ప్రభుత్వం కుట్ర పడుతున్న విధాన్నాని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కుట్రను బగ్నం చేసే విధంగా 1956లో సిక్కులు 1990లో బౌద్ధులు పోరాటాలు చేసి సాధించుకోవడం జరిగింది. అదే తరహాలో దళిత క్రైస్తవులు ఐక్యంతో పోరాటం చేసి సాధించుకోవాల్సిన అవసరం ఉంది. కావున జూన్ 24తేదీనఅనంతపురంపట్టణంలోని ఎన్జీవో హోమ్ నందురౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి మేధావులు, దళిత క్రైస్తవులు, ప్రజా కుల సంఘాలు, వామపక్ష పార్టీలు లౌకిక వాధులందరు హాజరవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలోవీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్, ఎమ్మార్పీఎస్ రాయలసీమ అధ్యక్షులు హెచ్ .అక్కులప్ప యువజన నాయకులు సురేష్, ధనుంజయ నాగార్జున, రవి పాల్గొన్నారు.

## పిల్లలను సొంత బిడ్డల్లా చూసుకోవాలి

**ధర్మవరం అర్బన్ జూన్ 20,మనం న్యూస్ :** ఆంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులను సొంత బిడ్డల్లా భావించి సంరక్షించాలని 25వ వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ భీమనేని ప్రసాద్‌నాయుడు సూచించారు. పార్టీ ఆదేశాలు, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ సూచనల మేరకు శుక్రవారం ప్రియాంకనగర్, లక్ష్మీ చెన్నకేశవపురంలోని ఆంగన్‌వాడీ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు చీమల రామాంజి, గడ్డం సూరి, క్లస్టర్ రామాంజి, సురేశ్, అమరా, భీమాలు తదితరులు పాల్గొన్నారు. ప్రియాంకనగర్ ఆంగన్‌వాడీ కేంద్రంలో రిజిస్టర్‌ను పరిశీలించిన భీమనేని ప్రసాద్‌నాయుడు, హాజరు నమోదులో ఉన్న లోపాలపై సిబ్బందిని ప్రశ్నించారు. రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.అనంతరం పాల ప్యాకెట్లు, కోడిగుడ్లు, బాలామృతం తదితర పోషకాహార పదార్థాలను పరిశీలించారు. చిన్నారులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతగా, రుచికరంగాఉండేలాచర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అందించే పోషకాహారాన్ని సకాలంలో పంపిణీ చేయాలని



తెలిపారు.తదుపరి లక్ష్మీ చెన్నకేశవపురం ఆంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. అక్కడ పిల్లలతో కలిసి భోజనంచేసిఆహారంనాణ్యతపైఆరా తీశారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు.

## ఉద్యోగ ఉపాధ్యాయుల హామీలను అమలు చేయాలి

- ఐఆర్,లేదా పిఆర్,సిలు ప్రకటించాలి
- ఎపిటియఫ్ 257 కుందుర్పి మండల శాఖ డిమాండ్



**కుందుర్పి , జూన్ 20, మనంన్యూస్ :** గత ఎన్నికల్లో ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎపిటి యప్ , నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎపిటి యప్, సభ్యత్వం నమోదులో భాగంగా మండల పరిధిలోని కొలిమిపాళ్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎపిటి యప్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎపిటి యప్,నాయకులు ఎం, ఈరప్ప, రామప్ప లు మాట్లాడుతూ .నేడు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల రాజీలేని పోరాటం చేస్తూ ఏపీటీఎఫ్ 257 ముందు వరుసలో ఉంటుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల వృత్తిపర సమస్య ల పరిష్కారం చేయడం లోను, వృత్తి పరమైన సేవలపట్ల, వాటి పరిష్కారాల పట్ల కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటు ఉంటుందని అన్నారు. పి ఆర్సి . కమిషన్ నియమించి తక్షణమే 29%ఐ,ఆర్ ను ప్రకటించాలి. సిపియస్, ను వెంటనే రద్దు చేయాలి. యంటియస్ ,ఉపాధ్యాయులకు అనుకూలమైన దగ్గర ప్రాంతాలు కేటాంచి వారి మానసిక వేదనని తగ్గించాలి. ఇన్ సర్వీస్ టీచర్లకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి.నూతన ప్రభుత్వం ఏర్పడి ఇప్పటి వరకు రెండు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ ఉద్యోగస్తులకు పి,ఆర్,సి,కానీ లేదా ఐ,ఆర్, కానీ ప్రకటించలేదుని,ఇకనైన వెంటనే ప్రభుత్వం ప్రకటించాలిని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు ఈసమస్యలు పట్ల ఆందోళన వైపు వెళ్లకుండ వెంటనే ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. పై సమస్య లు వెంటనే పరిష్కారం చేయాలిని ఎపిటియప్, 257 కుందుర్పి మండలం శాఖ డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో నాయకులు ఎండి ,రామప్ప ఎం ,ఈరప్ప ,మండల ప్రధాన కార్యదర్శి, డి, మైలారప్ప, జిల్లా కౌన్సిలర్ ,ఎస్ ,నాగేశ్వరి మండల అధ్యక్షులు ,జే, నింగప్ప ,టి ,వరలక్ష్మి మారుతేష్,నాగరాజు, సర్వేశ్వర, మదభూషణ,ఎపిటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# అనుమానాస్పదంగా మహిళ మృతి

**చిలమత్తూరు, జూన్ 20, మనం న్యూస్ :** మండల పరిధిలోని మరసలపల్లి పంచాయతీ పాలేపల్లిలో ఓ మహిళ అనుమానస్పదంగా మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. చిలమత్తూరు ఎస్సై శ్రీధర్ తెలిపిన వివరాలు ప్రకారం.. గోరంట్ల మండలం దేవులచెరువుకు చెందిన నరసింహప్ప కూతురు మమతకు కర్ణాటక రాష్ట్రం బాగేపల్లి తాలూకా బొమ్మయ్యగారిపల్లికి చెందిన శివప్పతో 14 సంవత్సరాల క్రితం పెళ్లి అయ్యింది. వీరికి ఒక కొడుకు, కూతురు ఉన్నప్పటికీ సుమారు నాలుగు సంవత్సరాల క్రితం మమత తన భర్తా పిల్లలను వదిలి చిలమత్తూరు మండలం పాలేపల్లికి చెందిన బాలచందర్ రెడ్డి అను అతనితో వెళ్లిపోయింది. మమత భర్త, ఆమె తల్లిదండ్రులు కొద్ది రోజులు వెతికి, కనిపించలేదని వదిలేశారు. అయితే పాలేపల్లి గ్రామంలోని బాలచందర్ రెడ్డి ఇంటిలో దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. శనివారం ఉదయమే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మమత(35) బాలచందర్ రెడ్డి ఇంటిలో మంచంపై అనుమానస్పద స్థితిలో చనిపోయి ఉంది. ఆమెను పెళ్లి చేసుకొన్న బాలచందర్ రెడ్డి 17 వ తేదీ బుధవారం రాత్రి వరకు తన ఇంటిలో ఉన్నాడు. తర్వాత కనిపించకుండా పోయాడు. మమత శరీరంపై పైకి కనిపించే రక్త గాయాలు లేవు. అయితే ముక్కు, నోరు, మరియు చెవులలో నుంచి వచ్చిన రక్తము, మంచంపైన మరియు క్రింద



నేలమీద పడి ఉంది. మమత తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం హిందూపురం ప్రభుత్వా సుపత్రికి పంపినట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు. పోస్టుమార్టం రిపోర్ట్ ద్వారా మృతికి కారణాలు తెలిసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

## దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు పంపిణీ

- ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర,జూన్ 20,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని భవిత కేంద్రం లోని 27 మంది దివ్యాంగ పిల్లలకు ఎమ్మెల్యే ఎఎస్ రాజు చేతుల మీదుగా ట్రై సైకిళ్లను పంపిణీ చేసారు.పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే తో పాటు,రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు డాక్టర్ డి.శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ ఎన్.లక్ష్మీ నారాయణ తదితరులు కలసి భవిత కేంద్రంలోని పిల్లలకు పూలమాలలు వేసి ఘనంగా సగకరించారు.ఈ సందర్భంగా వారు దివ్యాశీగుల పిల్లలతో మాట మంతితో, ముచ్చటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిత కేంద్రం దివ్యాశీగ పిల్లలను బంగారు భవిష్యత్ దిశగా తీర్చి దిద్దాలన్నారు.ట్రై సైకిళ్ళుతో పాటు వివిధ ఆటలు,పాటల ఉపకరణాలను భవిత కేంద్రం నిర్వాహకులకు అందజేశారు.ఈకార్యక్రమంలోటిడిపి మండల కన్వీనర్ కల్లుమర్రి నాగరాజు,పట్టణ అధ్యక్షుడు నాగరాజు,మున్సిపల్ మాజీ చైర్మన్ నరసింహరాజా,మాజీ కౌన్సిలర్ ఉమా శంకర్,టిడిపి,జనసేన నాయకులు వడ్డే రఘురామ్,శివాజీ చంద్ర ,భవిత కేంద్రం నిర్వాహకులు,పిల్లల తల్లీతండ్రులు,పౌషకులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి నాయకుడు మృతి...

## నివాళులు అర్పించిన మెట్టు



**బొమ్మనహాళ్ జూన్ 20 మనంన్యూస్ :** మండల పరిధిలోని ఉంతకల్ గ్రామ వైఎస్ఆర్సిపి నాయకుడు సూర్య ప్రతాప్ రెడ్డి తండ్రి రామచంద్ర రెడ్డి మృతి చెందారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గం వైసీపీ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి భౌతికాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు రాజ్ కుమార్, సుదర్శన్ రెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి అంపా రెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ విభాగ జనరల్ సెక్రెటరీ పరమేష్, జిల్లా బీసీ జనరల్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ ,మురడి మురళి రెడ్డి, కలేకుర్తి జయరాం రెడ్డి , డాక్టర్ బసప్ప, మాజీ సర్పంచ్ కోటిరెడ్డి తదితరులు పాల్గొని సంతాపాన్ని తెలియజేశారు.

# కూటమిలో అన్నదాతకు పెద్దపీట

- ఒక్క శింగనమల నియోజకవర్గం లోనే రూ, 9.42 కోట్ల నిధులు విడుదల
- ఎమ్మెల్యే శ్రావణికి కలెక్టర్ ఓ ఆనంద్‌కు రైతన్నల హారతులు



**బుక్కరాయసముద్రం, జూన్ 20 మనంన్యూస్:** కూటమి ప్రభుత్వంలో అన్నదాతకు అన్ని విధాల ఆదుకునేలా పెద్దపీట వేయడం జరిగిందని సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం అన్నదాత పిఎం కిసాన్ నిధులు విడుదల కార్యక్రమంలో శాసనసభ్యులు, కలెక్టర్... మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల కార్యక్రమంలో పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. అన్నదాత సుఖీభవ నియోజకవర్గం లోని 54335 మంది రైతులకు 27 కోట్ల 169 లక్షలు ప్రభుత్వము వారి యొక్క ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలియజేశారు రైతులు ఖరీఫ్ సీజన్లో పెట్టుబడి పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వము 5వేల రూపాయలు అన్నదాత సుఖీభవ పథకం కింద అదే విధంగా 2000.రూపాయలు ప్రకారం 47087 మంది రైతులకు 9 కోట్ల 42 లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద విడుదల చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ చైర్మన్ శ్రీ పూల నాగరాజు, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధ్యక్షులు ముంటిమడుగు కేశవరెడ్డి ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ సుబ్బారెడ్డి మండల





పరిషత్ అధ్యక్షురాలు సునీత మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్శైలజ,మూడుమండలాలకన్వీనర్లు నారాయణ స్వామి, పాండు కుల్లాయప్ప, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, సింగిల్ విండో చైర్మన్ లో కేశన్న, లక్ష్మీ నారాయణ,కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సుధారాణి కిషోర్, మాధవి, వసుంధర,భార్గవి, అసిస్టెంట్ డైరెక్టర్ఆఫ్ అగ్రికల్చర్ వెంకట కుమార్,అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ వెటర్నరీ రత్నకుమార్ జిల్లా నాయకులు శ్రీధర్ బాబు తదితర నాయకులు నియోజకవర్గ రైతు సోదరులు రైతు సోదరీమణులు తాసిల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపీడీవో సదాశివ తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం జూన్ 20 మనం న్యూస్ :** చంద్రబాబు నాయకత్వంలోని కూటమి పాలనలో రైతులకు అందుతున్నంత ఆర్థిక సాయం ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం ఇవ్వలేదని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని కెంచానపల్లిలో శనివారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద రైతులకు ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విస్తృతంగా పనిచేస్తోందన్నారు. ఒక్క రాయదుర్గం నియోజకవర్గంలోనే ఇప్పటి వరకు 42 వేల మంది రైతులకు అన్నదాత సుఖీభవ ద్వారా రూ.91.75 కోట్లు అందించామని, తాజాగా మరో రూ.28.8 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు.ఇవే కాకుండా డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీల కింద రూ.40 కోట్లు, వ్యవసాయ అనుబంధ సంస్థల ద్వారా సబ్సిడీల రూపంలో మరో రూ.30 కోట్లు రైతులకు అందాయని చెప్పారు. మొత్తంగా నియోజకవర్గ రైతులకు సుమారు రూ.200 కోట్ల మేర ప్రభుత్వ సహాయం చేరిందని వెల్లడించారు. ప్రస్తుతం ప్రభుత్వం ఆర్థిక ఒత్తిడులు ఎదుర్కొంటున్నప్పటికీ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వివిధ రూపాల్లో ఇంత పెద్ద ఎత్తున ఆర్థిక చేయూత అందిస్తోందన్నారు. రైతు సంక్షేమంతో పాటు పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ... దీపం పథకం కింద ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలు, బాలికలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, తల్లికి వందనం పథకం కింద చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. కూటమిప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు "ఇంటింటికి వెళ్ళే" కార్యక్రమాన్ని ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నా మన్నారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారన్నారు. రైతులు ముందస్తు జాగ్రత్తగా తక్కువ ఖర్చు, నీటితో సాగయ్యే కంది, ఆముదం, కొర్ర, జొన్న, ఉలవ వంటి పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. అధిక నీరు, అధిక పెట్టుబడి అవసరమయ్యే పంటల జోలికి వెళ్లకపోవడం మంచిదని గుర్తు చేశారు. ప్రజలకు మంచి పాలన అందిస్తున్న చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదం కొనసాగాలని కోరారు. కనీసం 15 ఏళ్ల పాటు ఆయన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కొనసాగే అవకాశం కల్పిస్తూ నిండు మనసుతో ఆశీర్వదించాలనిఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కురుబ హనుమంతు,మార్కెట్ యార్డ్ చైర్మన్ యు.హనుమంత రెడ్డి,వైస్ ఛైర్మన్ ధానవేంద్ర, పోట్ల రవి, ఎర్రిస్వామి, సిద్ధప్ప, కాటా వెంకటేశులు,మురళి,తిమ్మారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# నవోదయ ఫలితాల్లో విశ్వం విజయదుందుబి

- 69 మంది విద్యార్థులతో రాష్ట్రంలో మరోసారి సత్తా చాటిన విశ్వం



**అనంతపురం జూన్ 20 మనంన్యూస్ :** జాతీయ స్థాయిలో 20262027 విద్యా సంవత్సరానికి నిర్వహించిన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో తిరుపతి విశ్వం విద్యా సంస్థల విద్యార్థులు మరోసారి తమ అసాధారణ ప్రతిభను చాటుతూ ఘన విజయాన్ని నమోదు చేశారు. ఇప్పటికే విడుదలైన ప్రథమ, ద్వితీయ జాబితాలతో పాటు తాజాగా విడుదలైన మూడవ జాబితా ఫలితాల్లోనూ విశ్వం విద్యార్థులు అత్యధిక సంఖ్యలో ఎంపికై సంస్థ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి చేర్చారు. ఈ రోజు విడుదలైన మూడవ జాబితాలో పద్మిని, చైతన్య నాయక్, ఇందు, బద్రీనాథ్, శాంతికుమారి, గోమతి, హర్ష, నవనీష్, భావన, సుహాన్ తదితరులు నవోదయ విద్యాలయాల్లో ప్రవేశానికి అర్హత సాధించారు. వీరితో పాటు ప్రథమ, ద్వితీయ జాబితాల్లో కే. గీతిక, సి. కార్తీక్ శ్రీహాన్ రెడ్డి, పి. నిశాంత్, సి. హేమతేజ, హెచ్. అనన్య, ఎం. భావదీష్, ఆర్. నికోలస్ ఫ్రాంక్లిన్, కే. సిద్ధార్థ, బి. సాయి అభిరామ్, బి. హనీశ్రీ, ఎస్.ఎం. ఇలియాస్, కే. సాయి కృష్ణ, లిఖిత, జోషిక, శ్రావ్య, రిచిత, ప్రవీణ్, గగన్ హర్ష, గణేశ్, హర్షిత, తనుష, కావ్య, అస్మా, వరుణ్ సందేశ్, చరితార్థ, ప్రీతం, తేజస్వి, శ్రీదేవి తదితరులతో కలిపి మొత్తం 69 మంది విశ్వం విద్యార్థులు 2026 విద్యా సంవత్సరానికి జవహర్ నవోదయ విద్యాలయాల్లో ప్రవేశానికి ఎంపికైనట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్. విశ్వనాథ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 36 సంవత్సరాలుగా సైనిక్ స్కూల్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ తదితర జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు విశ్వం విద్యా సంస్థలు ప్రత్యేక శిక్షణ అందిస్తూ వేలాది మంది విద్యార్థులను ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో ప్రవేశింపజేస్తున్నాయని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, శాస్త్రీయ ప్రణాళికతో కూడిన బోధన, క్రమ శిక్షణతో కూడినశిక్షణ,ప్రత్యేకపరీక్షా విధానం, నిరంతర మూల్యాంకన పద్ధతులు, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ వంటి అంశాలే విశ్వం విజయాలకుప్రధానకారణాలనితెలిపారు. నవోదయ ప్రవేశ పరీక్షల్లో వరుసగా సాధిస్తున్న ఈ విజయాలు సంస్థ నాణ్యమైన శిక్షణకు నిదర్శనమని పేర్కొంటూ, విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు. 20262027 విద్యా సంవత్సరానికి నవోదయ, సైనిక్, ఇతర రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ పొందదలచిన విద్యార్థుల తల్లిదండ్రులు మరిన్ని వివరాల కోసం 8688888802, 9399976999 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

# నాన్న ఎందుకో వెనకబడ్డాడు...

▪ మాటల్లో అమ్మ ప్రేమ... మౌనంలో నాన్న త్యాగం ▪ నాన్నంటే నమ్మకం... నాన్నంటే భరోసా... నాన్నంటే ధైర్యం... నాన్నంటే బాధ్యత




**గార్లదిన్నె జూన్ 20 మనం న్యూస్** :అమ్మ ప్రేమ గురించి మాట్లాడినంతగా నాన్న ప్రేమ గురించి మాట్లాడం. తల్లి ప్రేమను అందరూ గొప్పగా కొని యాడతారు. కానీ నాన్న ప్రేమను వ్యక్తపర చడానికి, ఆయనతో ఉన్న అనుబంధాన్ని మాటల్లో చెప్పడానికి ఎందుకో మనసు తడబడుతుంది. అది భయమో, గౌరవమో, ప్రేమో. ఏదో చెప్పలేని భావన.నిజానికి నాన్న ప్రేమ మాటల్లో కాదు. మౌనంలో వ్యక్తమవుతుంది. నవమాసాలు మోసి మనకు జన్మనిచ్చిన తల్లి ఎంత గొప్పదో, జీవితాం తం తన కలలను త్యాగం చేసి మన కలల కోసం పోరాడే నాన్న కూడా అంతే గొప్పవాడు. అందుకే ప్రతి సంవత్సరం జూన్ మూడవ ఆదివారం ఫాదర్స్ డేను జరుపుకుంటాం. అది కేవలం ఒక రోజును గుర్తు చేసుకోవడం కాదు. మన జీవితానికి దారి చూపిన వ్యక్తిని స్మరించు కోవడం.అమ్మ పరిచయం చేస్తుంది... నాన్న దారి చూపిస్తాడు..అమ్మ మనల్ని ఈ ప్రపంచానికి పరిచయం చేస్తుంది. నాన్న ఈ ప్రపంచంలో ఎలా నిలబడాలో నేర్పిస్తాడు. తల్లి ప్రేమను కళ్లతో చూస్తాం. నాన్న ప్రేమను జీవితాంతం అను భవిస్తాం.ఆయన కోపంలో చులకన ఉండదు. బాధ్యత ఉంటుంది. ఆయన మౌనంలో నిర్లక్ష్యం ఉండదు. అపారమైన ప్రేమ దాగి ఉంటుంది.తన కలల కంటే మన కలలే ముఖ్యం...తన కలలను పక్కనపెట్టి, పిల్లల కలలను నిజం చేయడానికి శ్రమించేవాడు నాన్న. అనారోగ్యంతో ఉన్నా పని ఆపడు. బాధలో ఉన్నా బాధ్యతను మరవడు. కుటుంబం సంతోషంగా ఉండాలనే ఒక్క ఆలో చనతో నిరంతరం కష్టపడుతూనే ఉంటాడు.పిల్లల ఎదుగుదలే ఆయన గమ్యం. వారే ఆయన ఆశలు. వారే ఆయన ఆయుష్షు. తన విజయాల కంటే పిల్లల విజయాలకే ఎక్కువగా ఆనందపడే వ్యక్తి నాన్న.కనిపించని బలం...వేర్లు కనిపించవు. కానీ చెట్టు నిలబడటానికి అవే ఆధారం. అలాగే కుటుంబానికి కనిపించని బలంగా నిలిచేవాడు నాన్న. పురస్కారాలు రాకపోయినా, గుర్తింపు లేక పోయినా కుటుంబం కోసం అహర్నిశలు శ్రమి స్తూనే ఉంటాడు.మన విజయాల వెనుక నిలిచే నిశ్శబ్ద శక్తి ఆయనే. నాన్న ఉన్నప్పుడు ఆయన విలువ పూర్తిగా అర్థం కాదు. కానీ ఆయన లేక పోవడాన్ని మాత్రం జీవితం మొత్తం మర్చిపోలేం. నాన్న వెనకబడలేదు... మనమే ఆయనను వెనకబెట్టాం...తల్లి ప్రేమను తరచూ గుర్తు చేసుకుంటాం. నాన్న ప్రేమను మాత్రం చాలా సందర్భాల్లో సహజంగా తీసుకుంటాం. ఆయన తన త్యాగాల గురించి చెప్పుకోడు. తన కష్టాలను



బయటపెట్టుకోడు. కానీ ప్రతిరోజూ తన కుటుం బం కోసం, పిల్లల భవిష్యత్తు కోసం నిశ్శబ్దంగా పోరాడుతూనే ఉంటాడు.అందుకే నాన్న వెనక బడలేదు.మనమే ఆయనను వెనకబెట్టాం. వాట్సాప్ స్టేటస్‌ల్లో అమ్మ ఫోటోలు పెడతాం. నాన్నతో ఫోటో ఎప్పుడు పెట్టాం?తల్లిదండ్రులే నిజమైన దేవుళ్లు...తల్లిదండ్రులు తమ కోసం కాదు. పిల్లల కోసం జీవిస్తారు. వారి ఆనందంలోనే తమ ఆనందాన్నివెతుక్కుంటారు.అలాంటి తల్లిదండ్రు లకు ప్రేమ, గౌరవం, ఆదరణ ఇవ్వడం బాధ్యత మాత్రమే కాదు. మన కర్తవ్యం కూడా.వారిని నిర్లక్ష్యం చేయడం కేవలం ఒక తప్పు కాదు. మనిషితనానికే మాయని మచ్చ. ఫాదర్స్ డే రోజున మాత్రమే కాదు. ప్రతి రోజూ నాన్న ప్రేమను గుర్తు చేసుకుందాం. ఆయన త్యాగాలను గౌరవిద్దాం. ఎందుకంటే మన జీవితంలో కనిపించని హీరో మన నాన్న. ఆయన లేకపోతే మనం లేము. ఆయన లేకపోతే ఈ జీవితం లేదు.

హ్యాపీ ఫాదర్స్ డే ..జి. అజయ్ కుమార్

## వేడి నీళ్ల పేరుతో సరి కొత్త వ్యాపారాన్ని తెరలేపిన ఎస్సార్ విద్యాసంస్థలు



▪ మహిళా విద్యార్థినిలకు వేడినీళ్ల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న ఎస్సార్ విద్యాసంస్థలు
▪ ధోబి పేరుతో 4750 డబ్బులు దోచుకుంటున్న ఎస్సార్ విద్యాసంస్థల యాజమాన్యం
▪ ఎస్సార్ కళాశాలలో త్రాగడానికి మంచినీళ్లు లేక ఇబ్బంది పడుతున్న మహిళా విద్యార్థినిలు
▪ విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్ముతున్న ఎస్సార్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి
▪ హాస్టల్ అనుమతి లేకపోయినా నడుపుతున్న ఎస్సార్ కళాశాలపైన చర్యలు తీసుకోవాలి
▪ డిపాజిట్‌కు 4000 రూపాయలు కాషన్ డిపాజిట్‌కు 2000 వసూలు చేస్తున్న ఎస్ఆర్ కళాశాల యాజమాన్యం
▪ ఎస్సార్ కళాశాల దోపిడిపై ఆర్ఏఓ తక్షణమే చర్యలు తీసుకోవాలి
▪ ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ కళాశాల దగ్గర ధర్నా

**అనంతపురం జూన్ 20 మనం న్యూస్** :
ఎస్ ఆర్ కార్పొరేట్ హాస్టల్ కళాశాలలో మహిళ విద్యార్థినిలకు వేడి నీళ్ల పేర్లతో డబ్బులు వసూలు చేస్తున్న ఎస్సార్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిలు కుల్లాయి స్వామి పరమేష్ మాట్లాడుతూ అనంతపురం నగరంలో కార్పొరేట్ ఎస్సార్ విద్యాసంస్థల యాజమాన్యం హాస్టల్స్ లో అమ్మాయిలకు ఉచితంగా ఇవ్వాల్సిన వేడి నీళ్లను కూడా ప్రతి విద్యార్థి నుండి 1750 రూపాయలు డబ్బులు చెల్లించుకుని వేడి నీళ్లను అమ్ముకుం టున్నారని ఎస్సార్ విద్యాసంస్థల యాజమాన్యం పైన మండిపడ్డారు. ఈ మధ్యకాలంలో ఫీజుల దోపిడీ చూసాం పుస్తకాల వ్యాపారం చూసాం కానీ అనంతపురం నగరంలో ఎస్సార్ విద్యాసంస్థలలో సరికొత్త వ్యాపారానికి తర లేపుతూ వేడి నీళ్లకు కూడా డబ్బులు వసూలు చేస్తున్నారని మండి పడ్డారు.. హాస్టల్స్ లో ఉంటున్న విద్యార్థినిల దోబీ ఫీజు జిల్లాలో అన్ని కళాశాలలో కానీ పాఠశాలలో కానీ సంవత్సరానికి 2000 నుంచి 2500 వరకు వసూలు చేస్తూ ఉంటే కానీ ఎస్సార్ విద్యాసంస్థల యాజమాన్యం ప్రతి విద్యార్థి దగ్గర నుండి 4750 వసూలు చేస్తున్నారని మండిపడ్డారు.. ఎస్సార్ కళాశాల యాజమాన్యులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేల రూపాయలు ఫీజులు వసూలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తు న్నారు కానీ విద్యార్థినిలకు త్రాగడానికి మంచినీరు కూడా కల్పించడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కుతూ ఎనిమిది వేల రూపాయల నుంచి 15 వేల రూపాయల వరకు పుస్తకాలు అమ్ముతున్న ఎస్సార్ కళాశాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. హాస్టల్ కు అనుమతి లేకపోయినా కూడా హాస్టల్ పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తూ నడుపుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే ఎస్సార్ విద్యా సమస్యల యాజమాన్యులు విద్యార్థినిల నుంచి వేడినీళ్ల కోసం కట్టించుకున్న 1750 రూపా యలు వెనక్కి ఇవ్వాలని డిమాండ్ చేశారు.. దోబీ పేరుతో వసూలు చేస్తున్న 4750 రూపాయలను తగ్గించిరెండువేలరూపాయలు మాత్రమే విద్యార్థుల నుంచి కట్టించుకోవాలని డిమాండ్ చేశారు విద్యార్థినిలకు త్రాగడానికి మంచినీరు సౌకర్యం వెంటనే కల్పించాలని పేర్కొన్నారు.. ఈ సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన



కార్యక్రమం నిర్వహిస్తామని ఎస్సార్ విద్యాసంస్థల యాజమాన్యాన్నిహెచ్చరించారు..ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గిరి ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయకార్యదర్శిచందునగరఅధ్యక్షులు మంజు నాథ్ నాయకులు నాని బాబ్జాన్ సుశ్రుత్ హరికృష్ణ సాయిఎస్ఎఫ్ఐనాయకులు సూర్య ప్రతాప్ విజయ్ వంశీ సంతోష సునీత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం



**అనంతపురం, జూన్ 20 మనంన్యూస్** : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, హెరిటేజ్ ఫుడ్స్ అధినేత్రి నారా భువనేశ్వరి, మత్స్యకారుల ముద్దుబిడ్డ, మంత్రి కొల్లు రవీంద్ర పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా శనివారం స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద రోగుల బంధువులకు, పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆసుపత్రికి వచ్చే పేద రోగులు, వారి వెంట వచ్చే సహాయకులు ఆకలితో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ అన్న వితరణ చేసినట్లు తెలుగుదేశం సీనియర్ నాయకులు మేకా చంద్రబాబు, బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ యువజన అధ్యక్షులు, టీడీపీ యువ నాయకులు జశ్వంత్ వ్యాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దూరప్రాం తాల నుండి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు ఈ అన్నదానం ఎంతో ఆసరాగా నిలిచిందన్నారు. నారా భువనేశ్వరి ఎల్లప్పుడూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటారని, ఆమె స్ఫూర్తితోనే తాము ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. వ్యాపారవేత్తగా, సామాజిక కార్యకర్తగా ఎందరికో ఆదర్శంగా నిలిచిన నారా భువనేశ్వరి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆమె ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని భగ వంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీడీపీ సీనియర్ నాయకులు ఎస్ ఆర్ నాగభూషణం, 24వ డివిజన్ యనిట్ ఇన్‌చార్జ్ బెస్త అశోక్ కుమార్, జనసేన 24వ డివిజన్ ఇన్‌ఛార్జ్ దిలీప్ కుమార్, బెస్త సూర్యనారాయణ, బెస్త రాజు, బెస్త నారాయణస్వామి, బెస్త ఆనంద్, దుర్గాప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**నార్పల జూన్ 20 మనంన్యూస్** : వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. శనివారం రోజున మండల కేంద్రంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి శ్రావణి శ్రీ, టిడిపి నేత ఆలం వెంకట నరసా నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రజల చేత పరిసరాల పరిశుభ్రతకు పాటుపడతానని ప్రజల చేత ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ వస్తువుల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ప్లాస్టిక్ బాటిల్, ప్లాస్టిక్ కవర్, ప్లాస్టిక్ బ్యాగులను వినియో గించుకోకుండా ఉండాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దా మని పిలుపునిచ్చారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బండారుశ్రావణిశ్రీ అక్కడ చిన్నారులతో గడిపారు. చిన్నారులకు గోరుముద్దలు తినిపించి వారితో పారిశుధ్యం గురించి మాట్లాడించారు. అంగన్వాడి కేంద్రం ఆవరణాన్ని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, టిడిపి నేత ఆలం వెంకట నరసా నాయుడు చీపురు పట్టి ఆవరణాన్ని శుభ్రం చేశారు. మన ఇంటి తో పాటు మన పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకుందామని, స్వచ్ఛాంధ్రను నిర్మిం చుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కుళ్లా యప్ప,సాగునీటి సంఘాల అధ్యక్షుడు ఆలం నాగార్జున, సింగిల్ విండో చైర్మన్ మహేష్‌నాయుడు,తాసిల్దార్ అరుణకుమారి, మమతా దేవి, ఎంఈఓ కిష్టయ్య, నారపరెడ్డి, సిడిపిఓ భారతి, తాగునీటి సరఫరా శాఖ ఈవో జనార్ధన్, పంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# విదేశాల్లోనూ 'లేపాక్షి' ఏర్పాటు



- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
- నేతన్నలు, హస్త కళాకారులు గౌరవప్రద జీవనమే లక్ష్యం
- ఉచిత విద్యుత్ తో చేనేత కుటుంబాల్లో వెలుగులు
- క్లస్టర్లు, మెగా క్లస్టర్ల ఏర్పాటుతో నిత్య ఉపాధి
- ఆప్కో, లేపాక్షిషోరూమ్ ల ప్రక్షాళన
- ఆప్కో డిజిటలైజేషన్ కు స్కోచ్ అవార్డు రాక
- త్వరలో నేతన్న భరోసా పథకానికి శ్రీకారం
- అమరావతిలో 10 ఎకరాల్లో నిఫ్ట్ ఏర్పాటు
- ఖాదీ, గ్రామీణ మండలి ద్వారా యువతకు ఉపాధి : మంత్రి సవిత

**పెనుకొండ జూన్ 20 మనం న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా నేతన్నలు, హస్త కళాకారులు గౌరవప్రద మైన జీవనం సాగించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, త్వరలో నేతన్న భరోసా పథకానికి శ్రీకారం చట్టనునా న్నమని రాష్ట్ర చేనేత, జౌళి శాఖమంత్రి ఎస్.సవిత వెల్లడించారు. విదేశాల్లో కూడా లేపాక్షి షోరూమ్ లు ఏర్పాటు చేయను న్నామన్నారు. అమరావతిలోని శాఖమూరులో పది ఎకరాల విస్తీర్ణంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ(నిఫ్ట్) ఏర్పాటుకు నిర్ణయించామన్నారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. అమరా వతిలోని రాష్ట్ర సచివాలయంలో చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల ప్రగతిపై శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. ఆనాడు అన్న ఎన్టీఆర్ కూడు, గూడు, గుడ్డ నినాదంతో, చేనేత వస్త్రాలకు ప్రాచుర్యం కల్పిం చారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు నేతన్నల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తు న్నార న్నారు.చేనేత రంగానికి పూర్వవైభవం తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే టెక్స్ టైల్స్ అప్పారెల్ & గార్మెంట్స్ పాలసీ 2024-29 పాలసీ తీసుకొచ్చామన్నారు. ఈ పాలసీలో భాగంగా రాష్ట్రంలో టెక్స్ టైల్స్ రంగంలో రూ.10 వేలకోట్ల పెట్టుబడులు ఆకర్షణతో పాటు 2 లక్షల మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గతేడాది విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్ టెక్స్ టైల్స్ రంగంలో అయిదు ఒప్పందాలు జరిగాయని, రూ.4,700 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. వాటిలో కొన్ని పరిశ్రమలకు భూములు, ఇతర మౌలిక సదుపాయలను కేటాయించామన్నారు. 50 ఏళ్లు నిండిన నేతన్నలకు పెన్షన్లు అందజేస్తున్నామని, బడ్జెట్ లో త్రిఫ్ట్ ఫండ్ నిధులు కేటాయించామని తెలిపారు. 2024-25లో 90 సంఘాలకు రూ.71.21 కోట్ల విలువైన నూలు సరఫరా చేశామన్నారు. 2025-26లో 109 సంఘాలకు రూ.175.20 కోట్ల విలువైన నూలు సరఫరా చేశామన్నారు. రెండేళ్లలో కలిపి రూ.246.41 కోట్ల విలువైన నూలు అందించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించామన్నారు. గత సంవత్సరం వన్ డిస్ట్రిక్ట్-వన్ ప్రొడెక్ట్ కింద ఏపీకి 10 అవార్డులు వస్తే, వాటిలో నాలుగు చేనేత రంగానికే వచ్చాయన్నారు. నేతన్న కుటుంబాల్లో 'ఉచిత' వెలుగులు...నేతన్నలకు ఉచిత విద్యుత్ సరఫరా హామీని నెరవేర్చామని మంత్రి సవిత తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 50,565 చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నామన్నారు. మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు అందిస్తున్నామన్నారు. మగ్గం నేతన్నలకు నెలకు రూ.720లు, ఏడాదికి రూ. 8,640లు, మరమగ్గం నేతలన్నలకు నెల రూ.1,860లు, ఏడాదికి రూ.21,600లు లబ్ధి కలుగుతోందన్నారు. ఉచిత విద్యుత్ పథకం కోసం రూ.150 కోట్లు వెచ్చి స్తున్నామని, ఈ పథకం అమలుతో నేతన్నల కుటుంబాల్లో వెలుగులు నిండాయని మంత్రి సవిత తెలిపారు. చేనేత కార్మికులకు ఆర్థిక పరిపుష్టి లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. చేనేత కార్మికులకు రంగులు వేయడం, బ్లీచింగ్ ఛార్జీలు వేతనాలు పెంచామన్నారు. 90 శాతం సబ్సిడీతో మగ్గం పనిముట్లు అందజేస్తున్నామన్నారు. చేనేత కార్మికుల గుర్తింపు కార్డులు ఇస్తున్నామని, వస్త్రా లకు క్యూఆర్ కోడింగ్ ఇచ్చి నేతన్నల కష్టం, వస్త్రం తయారీ గురించి తెలిపేలా ఆ కోడ్ లో పేర్కొంటున్నామని తెలిపారు. ఈ కోడింగ్ తో నకిలీ వస్త్రాల అమ్మకాలకు అడ్డుకట్టపడుతోందన్నారు.రాష్ట్రంలో క్లస్టర్లు, మెగా క్లస్టర్ల ఏర్పాటు...నేతన్నలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. రూ.10.44 కోట్లతో 10 చిన్న క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని, ధర్మవరంలో రూ.38.31 కోట్లతో మెగా చేనేత క్లస్టర్ నిర్మిస్తున్నామని తెలిపారు. అమరావతిలో చేనేత, హస్తకళల మ్యూజియం నిర్మించబోతున్నామని వెల్లడించారు. పిఠాపురంలోని ఉప్పాడలో రూ.15.01 కోట్లు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ ప్రాజెక్టుకు రూ.22.50 కోట్లతో చేనేత పార్క్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అమరావతిలోని శాఖమూరులో పది ఎకరాల విస్తీర్ణంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ(నిఫ్ట్) ఏర్పా టుకు నిర్ణయించామన్నారు. 7 వేల మంది చేనేతలకు రూ.65.35 కోట్లు ముద్ర రుణాలు మంజూరు. నేత వస్త్రాల అమ్మకాలు పెంచేలా ఆద్యం, టాటా తనేరియా, కో ఆప్టెక్స్ వంటి సంస్థలతో పాటు తిరుమల తిరుపతి దేవస్థానంతో కూడా ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. చేనేత వస్త్రాలు, హస్త కళారూపాలు ఒకే చోట విక్ర యించేలా షో రూమ్‌లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. చేనేత కుటుంబాలు గౌరవమైన, ఆర్థిక భరోసాతోకూడిన జీవనం సాగించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు ఆప్కో బ్రాండ్ కు విస్తృత ప్రాచుర్యం...ఆప్కో బ్రాండ్ నిలిబెట్టేలా షో రూమ్ ల్లో కేవలం మగ్గం మీద నేసే వస్త్రాలను విక్రయాలకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత తెలిపారు. ఆప్రో షో రూమ్ లను ప్రక్షాళన చేస్తున్నామని, షో రూమ్ ల్లో రెడీమేడ్ వస్త్రాల అమ్మకాలతో పాటు కొత్త స్టాక్ ఉండేలా చర్యలు తీసుకుం టున్నామన్నారు. పారదర్శకత పెంచేలా ఆప్కోలో కంప్యూ టరీకరణ చేపట్టామని, డిజిటల్ పేమెంట్లు చెల్లించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆప్కోలో డిజిటలైజే షన్‌కు ప్రతిష్ఠాత్మక స్కోచ్ అవార్డు 2025 లభించిం దన్నారు. ఆప్కో ద్వారా 24 నెలల కాలంలో రూ.190 కోట్ల అమ్మకాలు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత రాష్ట్రంలో అయిదు చోట్ల పుట్టపర్తి, ఎమ్మిగనూరు, ప్రొద్దుటూరు, టెక్కలి, అనకాపల్లిలో ఆప్కో షోరూమ్ లు ఏర్పాటు చేశామన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామని, రెండేళ్లలో ఎగ్జి బిషన్ల ద్వారా రూ.20 కోట్ల మేర చేనేత వస్త్రాలు అమ్మ కాలు జరిపామన్నారు. 40, 50 శాతం డిస్కౌంట్లతో చేనేత వస్త్రాల అమ్మకాలు చేస్తున్నామన్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచేలా సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేస్తున్నామన్నారు. చేనేత సహకార సంఘాలకు ఆప్కో బకాయిలు చెల్లిస్తున్నామని, గత డిసెంబర్, జనవరి నెలలో రూ.9 కోట్లకు పైగా బకాయిలను చేనేత సహకార సంఘాల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. హస్త కళాకారులకు గౌరవప్రద జీవనమే లక్ష్యం...రాష్ట్రంలో 2.05 లక్షల హస్త కళాకారుల గుర్తించామని, వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ గౌరవ ప్రద జీవనం అంద జేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో 19 లేపాక్షి షో రూమ్ ల ఉన్నాయని, వాటన్నింటినీ ఆధునీకరి స్తున్నామని తెలిపారు. ఇటీవలే రాజమండ్రి ఎయిర్ పోర్టులో లేపాక్షి షో రూమ్ ఏర్పాటు చేశామన్నారు. విదేశాల్లోనూ లేపాక్షి షోరూమ్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కళాక్షి వాట్సాప్, తరంగా సేవ పేరుతో ఆన్లైన్ లోనూ హస్త కళల విక్రయాలు చేస్తున్నామన్నారు. లేపాక్షి షో రూమ్ ల పారదర్శకంగా నిర్వహణకు తరంగా ఏపీ ఆధారిత రియల్ టైమ్ వ్యవస్థ రూపకల్పన చేశామన్నారు. హస్త కళారూపాల అమ్మకాలు పెరిగేలా జాతీయ, అంతర్జాతీయస్థాయిలో65ఎగ్జిబిషన్లఏర్పాటు చేశామ న్నారు. 2024-25 లో 56.47 కోట్లు , 2025-26లో రూ.60.78 కోట్ల అమ్మకాల హస్త కళారూపాల అమ్మ కాలు జరిపామన్నారు. హస్త కళాకారులను ప్రోత్సహిం చేలా అవార్డుల బహుకరించామని, 20 మంది కళాకా రులకు రూ.3 లక్షల వరకు నగదు బహుమతి అందజేశా మని తెలిపారు. వన్ డిస్ట్రిక్ట్ - వన్ ప్రొడెక్ట్(ఓడీ ఓపీ) కింద ప్రతి జిల్లా నుంచి హస్త కళలకు గుర్తింపునకు కృషి చేస్తున్నామన్నారు. విశాఖపట్నం సీఐఐ - 2025 సదస్సు, సింగపూర్ లో జరిగిన భారతదేశ గణతంత్ర వేడుకలకు, హాంకాంగ్ మరియు ఇతర అంతర్జాతీయ వేడుకలకు ఏపీ హస్త కళల గిఫ్ట్ బాక్స్‌లు సరఫరా చేశామన్నారు. యు వతకు పెద్ద ఎత్తున ఉపాధి...ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం పథకం కింద 2024-25లో 974 యూనిట్లు స్థాపించి, రూ.38.51 కోట్ల మార్జిన్ మనీ అందజేసి, 10,714 మందికి ఉపాధిఅవకాశాలుకల్పించామన్నారు. 2025-26 లో 2,319 యూనిట్ల ఏర్పాటుకు నిర్ణయించామని, వాటికి రూ.70.15 కోట్ల మార్జిన్ మనీ మంజూరు చేశా మని తెలిపారు. ఈ యూనిట్ల స్థాపన ద్వారా 25,509 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. నైపుణ్యాభి వృద్ధి కార్యక్రమాల ద్వారా 463 మంది యువతకు, మహిళలకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గంవర్క్,కాగితం తయారీ, కొవ్వొత్తుల తయారీ తదితర ఉపాధి ఆధారిత కోర్సుల్లో శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి సీఈవో సింహాచలం, కమిషనర్ రేఖారాణి, లేపాక్షి ఎండీ విశ్వ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# హాస్టల్ నడుపుతున్న ఎస్సార్ కళాశాలను సీజ్ చేయాలి




**అనంతపురం జూన్ 20 మనం న్యూస్ :** ఎస్సార్ జూనియర్ కళాశాల హాస్టల్ అనుమతి లేకపోయినా నడుపుతున్న కళాశాల పైన చర్యలు తీసుకోవాలని వేడి నీళ్ల పేరుతో విద్యార్థుల నుండి 1750 వసూలు చేయడానికి ఖండిస్తూ ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా ఆర్ఐవో వెంకట రమణ నాయక్‌కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి పరమేష్ మాట్లాడుతూ అనంతపురం నగరంలో ఎస్సార్ జూనియర్ కళాశాలలో మూడు బ్రాంచ్లు ఏర్పాటు చేసుకొని కేవలం డేస్ కాలర్స్ కి మాత్రమే అనుమతి చేసుకొని హాస్టల్ బ్రాంచ్ లు నడుపుతూ విద్యార్థుల తల్లితండ్రుల దగ్గర నుండి వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు ఫీజుల రూపంలో దోపిడీ చేయడమే కాకుండా సరికొత్త వ్యాపారానికి తెర లేపుతూ ఎక్స్ట్రా చార్జెస్ పేరుతో ఒక్కొక్క విద్యార్థి నుండి 28 వేలకు పైగా వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు పుస్తకాల పేర్లతో ఎనిమిది వేల నుండి 15వేల రూపాయల వరకు వేడి నీళ్ల పేరుతో 1750 దోబీ పేరుతో 4750 స్టోర్ డిపాజిట్ పేరుతో 4000 కాశన్ డిపాజిట్ పేరుతో 2000 రూపా యలు యూనిఫామ్ పేరుతో 6500 రూపాయలు ఇలా రకరకాల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి డబ్బులను జలగల్లాగా పీల్చుకు తింటు న్నారనిమండిపడ్డారు.ప్రభుత్వనిబంధనలు తుంగలోతొక్కుతూవిద్యాసంస్థల పేరుతో ముద్రిం చినపుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్నప్పటికీ ఆదేశాలనుఏం మాత్రం లెక్కచేయ కుండా పుస్తకాల పేరుతోడబ్బులు కట్టించుకుం టున్నారని మండి పడ్డారు..టీవీటవర్ దగ్గర ఉన్న హాస్టల్ నిర్మాణంలో ఉండగానే కళాశాల ప్రారంభించారని జరగరానిది ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిం చారు తక్షణమే జిల్లా ఆర్ ఐ ఓ స్పందించి ఎస్ ఆర్ జూనియర్ కళాశాల పైన చర్యలుతీసుకోవాలనిడిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.. ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గిరి ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చందు నగర అధ్యక్షులు మంజునాథ్ నాయకులు హరికృష్ణ సాయి అపాన్ రాకేష్ ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్ సాయి వంశీ గోవర్ధన్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

- వేడి నీళ్ల పేరుతో విద్యార్థుల నుండి కట్టించుకున్న 1750 డబ్బులు వెనక్కి ఇవ్వాలి
- ఎస్ ఆర్ జూనియర్ కళాశాలలో దోబీ పేరుతో 4750 ఫీజును తగ్గించాలి
- బిల్డింగ్ నిర్మాణంలో ఉండగానే కళాశాల నడుపుతున్న ఎస్సార్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి
- ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా ఆర్ఐవో వెంకటరమణ నాయక్‌కి వినతి పత్రం

# కుటుంబ కలహాలతో డ్రైవర్ రంగా ఆత్మహత్య

## చెట్టుకు ఉరి వేసుకుని బలవన్మరణం



**గోరంట్ల, జూన్ 20 మనం న్యూస్ :** గోరంట్ల మండలంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్తాపానికి గురైన ఓ డ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడిన సంఘ టన స్థానికంగా కలకలం రేపింది. గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని గుమ్మయ్య గారిపల్లి గ్రామానికి చెందిన బోయ వెంకటేష్ కుమారుడు రంగా (డ్రైవర్) శనివారం ఆత్మహత్య చేసుకు న్నాడు. కుటుంబంలో కొంతకాలంగా కొనసాగుతున్న గొడవల కారణంగా ఆయన తీవ్ర మనస్తాపానికి గురైనట్లు సమాచారం. మృతుడు రంగాకు భార్య పిల్లలు ఉన్నారు.ఈ నేపథ్యంలో గ్రామ శివారులోని తన సొంత పొలంలో, కొత్త చెరువుకు వెళ్లే దారిలో ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమా చారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఆత్మహత్యకు గల పూర్తి కారణాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. రంగా మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు విషాదంలో మునిగిపోయారు

# స్వచ్ఛభారత్ క్లాప్ మిత్ర కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి

– సీఐటీయూ నాయకులు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం



**ఓడి చెరువు, జూన్ 20,మనం న్యూస్** : ఓడి చెరువు మండల కేంద్రంలోని పంచాయతీ వర్కర్స్‌కి గత 30 సంవత్సరాలలగా పనిచేస్తున్నా వారికి ఎటువంటి గుర్తింపు కార్డులు ఇవ్వలేదు అంతేకాకుండా వచ్చిన ప్రతి ఒక్కఅధికారి పంచాయతీ వర్కర్స్‌కు గుర్తింపు కార్డులు మంజూరు చేస్తామని అధికారులు కాలం గడుపుతున్నారు. ఇప్పటికైనా ఉన్నటువంటి అధికారులు కార్మికులకు నాయ్యంచేసిగుర్తింపు కార్డులు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించలని కోరారు. ఆరు నెలల పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించాలి అలాగే సున్నంపల్లి పంచాయతీలో 8 నెలలు జీతాలు ఇచ్చి కార్మికులకు తగిన న్యాయం చేయాలని కోరడంజరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి లక్ష్మీనారాయణ, సిఐటియు నాయకులు వివి రమణ, కుళ్లాయప్ప, ఆంజనప్ప, గంగులప్ప, వెంకటేష్, సుగుణమ్మ, భాగ్యమ్మ, నాగమ్మ, నిర్మల, శ్రావణి, రామలక్ష్మిమ్మ, దిలీఫ్, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో రెవిన్యూ శాఖ అత్యంత కీలకమైనది... తహసీల్దార్ బ్రహ్మయ్య



**కణేకల్ జూన్ 20 మనంన్యూస్ :** మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో శనివారం మండల తహసిల్దార్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా రెవెన్యూ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో రెవెన్యూ శాఖ అత్యంత కీలకమైనదని ప్రతి రెవెన్యూ ఉద్యోగి రోజురోజుకు విజ్ఞానాన్ని పెంపొందించుకుని విధులు నిర్వహిస్తే అద్భుతమైన ఫలితాలు, ప్రజల మన్ననలు పొందుతారు కావున ప్రతి ఉద్యోగి బాధ్యత రహితంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. స్వాతంత్రం రాకముందు 1786 జూన్ 20న రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేశారని, 238 ఏళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యూ నోటిఫికేషన్లు జారీ చేసింది, ఈ నేపథ్యంలో ప్రతి ఏటా జూన్ 20 ను రెవెన్యూ దినోత్సవంగా ప్రతిప్రభుత్వతహసిల్దార్‌కార్యాలయంలో వేడుకలు జరుపుకుం టున్నారని అన్నారు. రెవెన్యూ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు, భూ వ్యవహారాలు వివిధ ప్రయోజనాల కోసం అందించే ధ్రువీకరణ పత్రాలు, నీటి పన్నుతో సహా రెవిన్యూ శాఖ దాదాపు 64 సేవలు అందిస్తుందని తెలిపారు. కావున రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగి రైతులకు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికై కృషి చేసి రెవెన్యూ శాఖకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి, రైతుల మన్ననలు పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలోఎంపీడీవో విజయ్ సింహ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ విశ్వనాథ్, డిప్యూటీ ఎంపీడీవో లు చంద్రమౌళి, షేక్షావలి, రీ సర్వే డిటి విజయ్‌కుమార్,మండలంలోనిఆయాగ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, గ్రామ రెవిన్యూ సహాయకులు, ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**నల్లచెరువు జూన్ 20 మనంన్యూస్:** మండల పరిధిలోని పెద్దలంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు రమేష్ నాయుడు నూతన గృహప్రవేశ పూజా కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన గృహాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం రమేష్ నాయుడు, వారి సతీమణికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర సాధనే మన లక్ష్యం

- ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం
- పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి
- చెరువును పరిశుభ్రంగా మారుద్దాం
- చెత్త లేని సమాజాన్ని తయారు చేద్దాం
- జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్
- ప్లాస్టిక్ వ్యర్థాలతో ప్రాణకోటికి అత్యంత ప్రమాదకరం
- అన్నదాత సుఖీభవ రైతన్నలకు వరం
- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**ఓడి చెరువు, జూన్ 20, మనం న్యూస్ :** స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర" కార్యక్రమాన్ని ఓడి చెరువు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. చెరువు మరువ ప్రాంతంలో స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టి ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారం, ముళ్ల కంపలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పరిశుభ్రమైన గ్రామాలు, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ సర్కిల్ వద్ద ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, మాజీ మంత్రి, విద్యార్థులు కలిసి మానవహారంగా ఏర్పడి స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనకు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఓడి చెరువు ప్రభుత్వ హైస్కూల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ సాధనలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్‌శ్యాంప్రసాద్ మాట్లాడుతూ, స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, భావితరాలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఓడి చెరువులో ల్యాబ్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ , ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్లాస్టిక్ వ్యర్థాలతో జరిగే నష్టంపై అందరినీ ఆకట్టుకున్న విద్యార్థుల నాటిక ప్రదర్శన... ప్లాస్టిక్ వల్ల సకల జీవరాసులకు జరిగే ప్రాణ నష్టం పై ఓడి చెరువు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన నాటిక ప్రదర్శన ఎంతో అద్భుతంగా అందరిని ఆకట్టుకుంది. ప్లాస్టిక్ ను వాడితే జీవరాసులు ప్రాణాలు కోల్పోతాయని సకల రోగాలు వస్తాయని విద్యార్థులు ప్రదర్శించిన నాటిక ఎంతో అద్భుతంగా ఉందని ఎంఎల్‌ఏ పల్లె సింధూర,జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి విద్యార్థులను ప్రశంసించారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు మహిళలకు అంగన్వాడి సెంటర్లకు మంజూరైన వస్తు సామాగ్రిని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం విద్యార్థులతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం చేశారు. స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్మికులను ఎమ్మెల్యే పల్లె సింధూర,జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి శాలువాతోసన్మానించిసత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపిఓసమత,ఐసిడిఎస్‌పిడిప్రమీల , తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఎంపీడీవో శివప్రసాద్ రెడ్డి,అంజనప్ప ,హెచ్‌ఎం శిరీష , ఎంఈఓ లు సురేష్ రమణ ,ప్రభుత్వ అధికారులు,కూటమి ప్రజాప్రతినిధులు , టీడీపీ మండల కన్వీనర్ జయచంద్ర ,మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా, శివారెడ్డి మార్కెట్ యార్డ్‌డైరెక్టర్‌నిజాం,ప్రవీణగోపీనాథ్ రెడ్డి,మస్తానమ్మా,సాగునీటిసంఘంఅధ్యక్షుడుజయన్న ,విద్యార్థులు, గ్రామస్తులు,టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతు అండగా కూటమి ప్రభుత్వం

**పులేరులో ఘనంగా విత్తన వేరుశెనగ కాయల పంపిణీ**



**గోరంట్ల జూన్ 20 మనం న్యూస్ :** గోరంట్ల మండలం పులేరు గ్రామ పంచాయతీలో విత్తన వేరుశెనగ కాయల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రైతులకు విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధేకూటమిప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధిచెందేందుకుప్రభుత్వంనాణ్యమైన విత్తనాలు, ఎరువులు, సాగుకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందిస్తోందని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ ఉత్పత్తు లకు గిట్టుబాటు ధరలు కల్పించడం, సాగునీటి సదుపాయాల మెరుగుదల, వ్యవసాయ యాంత్రీకరణకు ప్రోత్సాహం,రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేయడం వంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం రైతన్నకుఅండగానిలుస్తోందన్నారు. అన్నదాత సంక్షేమమే ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యాల్లో ముఖ్య మైందని, రైతులఅభ్యున్నతికినిరంతరంకృషి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలోస్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు,రైతులుపెద్దసంఖ్యలో పాల్గొన్నారు

# విద్యా హక్కు చట్టం అమలు చేయాలి

ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బి రాంప్రసాద్ నాయక్



**కదిరి రూరల్ జూన్ 20 మనం న్యూస్:** కదిరి నియోజకవర్గంలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్య హక్కు చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని కదిరి డివిజన్‌ఎస్సీ ఎస్టీ మాచింగ్ కమిటీ సభ్యులు రాంప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాల లోనూ బడుగు బలహీన వర్గాల కోసం 25 శాతం విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలని ప్రభుత్వం చట్టం చేసిన దానిని కాగితాలకే పరిమితం చేశారని ఆయన తెలిపారు. దేశంలోని ప్రతి పేద విద్యార్థులకు నాణ్యతమైన విద్యను హక్కుగా అందిం చాలనే లక్ష్యంతో కేంద్రం ప్రభుత్వం 2009 లో విద్యా హక్కు చట్టం ఆర్టికల్ ను తీసుకొచ్చిందన్నారు . ఈ చట్టం ప్రకారం 6నుంచి14 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రతి బాల బాలికల ఉచిత నిర్బంధ విద్యను అందించడంతో పాటు ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం సీట్లను ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థులకు కేటాయించాలని స్పష్టంగా ఆ చట్టంలో పేర్కొన్నారన్నారు . చట్టం అమలు వచ్చి 16 ఏళ్ల గడిచిన క్షేత్రస్థాయిలో దానినీ సక్రమంగా అమలు ఇప్పటికీ జరగడంలేదన్నారు. విద్యార్థులకు ఉచిత విద్యా అందించాలని ప్రభుత్వనిబంధనలు ఉన్న కొన్ని ప్రైవేట్ పాఠశాలలు యూనిఫామ్ పుస్తకాల అడ్మిషన్ ఫీజ్‌పరీక్ష ఫీజువంటిపేర్లతో వేల రూపా యలు అక్రమవసూలుచేస్తున్నసంబంధిత అధికా రులు పట్టించుకోవడంలేదన్నారు. ప్రభుత్వ నిబంధ నలు ఉల్లంఘించినవిద్యాసంస్థలపైఉన్నత అధికా రులు చర్యలుచేసుకోవాలనీఆయనడిమాండ్ చేశారు.

# మోదీ 12 ఏళ్ల పాలన.. అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్



**- ఏపీకి రూ.6 లక్షల కోట్లకుపైగా కేంద్ర సహకారం..పోలవరం నుంచి పుట్టపర్తి వరకు అభివృద్ధి జాడలు**

**- మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో పురోగతి.. బిజెపి నేతలు వెల్లడి**

**పుట్టపర్తి, జూన్ 20 మనం న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్ అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అందించిన సహకారం గురించి విస్తృతంగా వివరించారు. ఈ సమావేశానికి కదిరి మాజీ శాసనసభ్యులు పార్థసారథి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2014లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి దేశం అభివృద్ధి, సంక్షేమం, మౌలిక సదుపాయాల విస్తరణ, ఆర్థిక పురోగతి, అంతర్జాతీయ ప్రతిష్ట వంటి అన్ని రంగాల్లో విశేష ప్రగతి సాధించిందన్నారు. “సబ్కా సాథ్ -- సబ్కా వికాస్ -- సబ్కా విశ్వాస్ -- సబ్కా ప్రయాస్” అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం ప్రతి వర్గానికి చేరువైందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 2014 నుండి 2025 వరకు వివిధ రూపాల్లో ?6 లక్షల కోట్లకు పైగా సహాయం అందించిందని తెలిపారు. ఇందులో కేంద్ర పన్నుల వాటాగా రూ.1.92 లక్షల కోట్లకు పైగా రాష్ట్రానికి అందించగా, కేంద్ర గ్రాంట్లు, ప్రత్యేక ఆర్థిక సహాయంగా మరో ?2 లక్షల కోట్లకు పైగా మంజూరు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర విభజన చట్టంలోని హామీల అమలుకు వేల కోట్ల రూపాయలు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం, పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణానికి భారీగా నిధులు అందించిందన్నారు. అలాగే అమరావతి రాజధాని అభివృద్ధికి కూడా కేంద్రం పూర్తి సహకారం అందిస్తోందని పేర్కొన్నారు. విద్యా రంగంలో ఏఐఐఎంఎస్ మంగళగిరి, ఐఐటి తిరుపతి, ఐఐఎం విశాఖపట్నం, ఎన్ఐటి ఆంధ్రప్రదేశ్,ఐ.ఐ.ఎస్.ఇ.ఆర్ తిరుపతి, విశాఖపట్నంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ వంటి జాతీయ స్థాయి విద్యాసంస్థలను రాష్ట్రానికి తీసుకువచ్చిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదేనని తెలిపారు. పుట్టపర్తిలో ఫైటర్ జెట్ తయారీ కేంద్రం ఏర్పాటు ద్వారా శ్రీ సత్యసాయి జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించనుందని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాల విస్తరణ, జాతీయ రహదారుల అభివృద్ధి, రైల్వే ప్రాజెక్టులకు రికార్డు స్థాయిలో నిధుల కేటాయింపు జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలకు వందే భారత్ రైళ్ల సేవలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా రవాణా రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యాలు కల్పించగా, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా లక్షలాది పేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టారని చెప్పారు. ఉజ్వల యోజన కింద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు, పీఎం కిసాన్ ద్వారా రైతులకు నేరుగా ఆర్థిక సహాయం, ఆయుష్మాన్ భారత్ ద్వారా ఆరోగ్య భద్రత కల్పిస్తున్నట్లు వివరించారు. ముద్ర యోజన ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలు, స్కిల్ ఇండియా ద్వారా నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ ఇండియా ద్వారా గ్రామీణ ప్రాంతాలకు డిజిటల్ సేవలు, స్వచ్ఛ భారత్ ద్వారా పారిశుద్ధ్య విప్లవం, ఆత్మనిర్భర్ భారత్ ద్వారా పరిశ్రమలకు ప్రోత్సాహం లభించాయని తెలిపారు.ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్టను మరింత పెంచిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుందని, జీ-20 అధ్యక్షతను విజయవంతంగా నిర్వహించడం ద్వారా భారతదేశానికి అంతర్జాతీయ గుర్తింపు మరింత పెరిగిందన్నారు.12 సంవత్సరాల సేవ, సుశాసనం, సంకల్పం తో దేశాభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి శ్రీ సత్యసాయి జిల్లా బీజేపీ తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు తలుపుల గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు హరికృష్ణ గౌడ్, సాకే ఓబులేసు, అమర దేవేంద్ర, జిల్లా అధికార ప్రతినిధి జ్యోతి ప్రసాద్, జిల్లా కోశాధికారి సురేంద్రబాబు, జిల్లా కార్యదర్శులు కుసుమ జయరాం, రామ్మోహన్, సోషల్ మీడియా కో-కన్వీనర్ మేదర శ్రీనివాసులు, జిల్లా పదాధికారులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతే సమస్త మానవాళి ఆరోగ్యానికి శ్రీ రామ రక్ష ...

**– ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హుస్సేన్**



**కదిరిరూరల్ జూన్ 20 మనం న్యూస్:** పరిసరాల పరిశుభ్రతే సమస్త మానవాళి ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కదిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర కార్య క్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హాస్పిటల్ ఆవరణంలో పర్యావరణం పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి పరిసరాలు బాగుంటేనే మనం అంతా ఆరోగ్యంగా జీవించగలుగుతామనీ .మన పరిసరాలు మన ఆరోగ్యం , మన భద్రత మన శ్రీరామరక్ష లాంటిదనీ , ప్రజల ఆరోగ్యం కోసం భారత దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ప్రతి పౌరుడు పరిసరాల పరిశు భ్రత కోసం రోజూ కొంత సమయం కేటాయించి పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములు అవ్వాలని ప్రతిజ్ఞ చెయ్యడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ హుస్సేన్ డి సి హెచ్ ఎస్ మధుసూదన్ హాస్పిటల్ సిబ్బంది , హెచ్ డి ఎస్ కమిటీ సభ్యులు సామాల కేశవ రెడ్డి , కుటాల లక్ష్మణ, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొని హాస్పిటల్ పరిసరాలను శుభ్రం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ బలపేతం కోసం కృషి చేస్తా

**–నూతన రాష్ట్ర ఓబిసి జనరల్ సెక్రెటరీ కదరంపల్లి, గొల్ల .బొజ్జప్ప**

**–ఓబిసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీకి ,కాంగ్రెస్ నాయకులు హర్ష**



**కుందుర్పి, జూన్,20, మనం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి దాకా బలోపేతం కోసం అంకిత భావంతో కృషి చేస్తానని, శనివారం కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ, నూతన రాష్ట్ర ఓబిసి జనరల్ సెక్రెటరీ, కదరంపల్లి, గ్రామ వాసి, గొల్ల,,బొజ్జప్ప అన్నారు. ఈ నెల 16న తనకు ఓ బి సి రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా నియామకం అయినట్టు ఉత్తర్వులు అందజేసినట్టు ఆయన విలేకరులుకు శనివారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ, ఓబీసీ విభాగం రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా గొల్ల,బొజ్జప్పను నియామకం చేసినట్టు ఏపీ పిసీసీ అధ్యక్షురాలు, వైయస్ షర్మిల రెడ్డి సిఫారసుతో తనకు రాష్ట్ర ఓబిసి కాంగ్రెస్ చైర్మన్, సొంటి, నాగరాజు, నేషనల్ ఓబీసీ చైర్మన్ ,కు సిఫారసు చేసినట్టు ఆయన విలేకరులకు తెలిపారు. రాష్ట్ర ఓబిసి కాం గ్రెస్ చైర్మన్ సొంటి, నాగరాజు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం గొల్ల ,బొజ్జప్ప విశేషంగా కృషి చేస్తున్నారని, ఆయన సేవలను గుర్తించి ఈ బాధ్యతలకు సిఫా రసు చేసినట్టు పేర్కొన్నారు. అలాగే అనంతపురం జిల్లాలో కాం గ్రెస్ పార్టీని మరింత బలపేతం చేయడానికి జిల్లా అధ్యక్షులు అలాగే పెద్దలు ,మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు, సిడబ్ల్యుసి సభ్యులు, యన్,రఘువీరా రెడ్డి నాయకత్వంలో త్వరలో భారీ స్థాయిలో ఓబీసీ మహాసభ నిర్వ హించేం దుకు గొల్ల, బొజ్జప్ప సంసిద్ధంగా వున్నారని తెలిపారు. తన పదవి రావడానికి సహకరించి ప్రోత్సహించిన పెద్దలందరికీ పేరు పేరునా నా ప్రత్యేక ధన్యవాదాలును తెలియజేశారు. ఈసందర్భంగా ఓబిసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ, గొల్ల, బొజ్జప్ప, మనం సినియర్ జర్నలిస్ట్ తో మాట్లాడుతూ. తనకు రాష్ట్ర పెద్దలు నమ్మకం వుంచి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ ఓబిసి విభాగంలో ఓబిసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ,పదవిని కట్టబెట్టినందుకు రుణపడి ఉంటానన్నారు.

## చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన.. కుందుర్పి కొండ కోట



**-కుందుర్పి కొండపైన బయట పడిన హోయసాల శాసననం.**
**-దక్షిణ భారతదేశంను పాలించిన గొప్ప వంశం హోయసాల**
**-ప్రజాహితమే పాలన సూత్రంగా కొనసాగిన హోయలసాల పాలన**
**-700 ఏళ్ల మౌనం చెరిగింది**
**-క్రీ.శ.1344 శాసనం ఆధారంగా ..ఆనాటి “రహిపేయ దొనే” చెరువు తవ్వక శాసనం వెలుగులోకి**
**-కుందుర్పి చెరువును తవ్వించిన చిక్క బొమ్మయ్య నాయకుడు**
**-వ్యవసాయమే ప్రాణమని, నీరే నిదిఅని తెలిపిన గొప్ప ఆలోచన అది.**
**-కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఆమిలినేని ఇలాఖిలో కుందుర్పి ఘన చరిత్ర అనంతం**



**కుందుర్పి జూన్ 20 మనం న్యూస్ :** గత ఏడువందల ఏళ్ళు చరిత్రకు సాక్ష్యంగా కుందుర్పి ఏక శిలా కొండ కోట నిలిచిందని అనడంలో ఎలాంటి సందేహం లేదు. కుందుర్పి కొండ కోట పై ఉన్న చెరువు సమీపంలోని రాతిపై చెక్కబడిన హోయసాల కాలం నాటి శాసనం ద్వారా ఈ ప్రాంత అత్యంత ఘన చారిత్రక వైభవం మరోసారి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత 700ఏళ్ల కుందుర్పి ఘన చరిత్ర శనివారం బయటపడింది.ఈ నేపథ్యంలో కళ్యాణదుర్గం శాసనసభ్యులు, అమిలినేని, సురేంద్రబాబు ఇలాఖిలో కుందుర్పి గ్రామంలోను మండలంలోను ఘన చరిత్రకు జిల్లాకే తలామానికంగా నిలిచింది. ఇక్కడ చరిత్రను లోతుగా ఆరా తీస్తే తవ్వేకొద్ది చరిత్ర బయట పడడంను చూస్తే చరిత్ర ఇక్కడ అనంతం అని తెలుస్తోంది. కాలం గడిచినా చెరగని చరిత్ర! మాట్లాడని రాయి మాట్లాడింది! అనడంలో అతి శయోక్తి లేదు.ఆ ఘన చరిత్ర వివరాలు లోకి వెళ్లితే. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం తాలూకా కుందుర్పి మండలం,మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక కొండకోటపై చెరువు సమీపంలోని ఒక శిల 700 ఏళ్ల రహస్యాన్ని బయటపెట్టింది. క్రీ.శ. 1344 నాటి హోయసాల శాసనం కుందుర్పి చారిత్రక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెబుతోంది.

**హోయసాల రాజు వీర బల్లాళుడు-3 కాలం నాటి శాసనం:** హోయసాలరాజు వీర బల్లాళుడు మూడవ కాలంనాటి శాసనంని తెలుస్తుంది.

కుందుర్పి కొండకోటపై ఉన్న చెరువు గట్టున ఉన్న రాతిపై చెక్కబడిన ఈ శాసనం దక్షిణ భారతాన్ని పాలించిన గొప్ప వంశం హోయసాలుల కాలం నాటిది. అప్పటి రాజు వీర బల్లాళుడు-3 పాలనలో కుందుర్పి ప్రాంతం సస్య శ్యామలంగా ఉండేదని ఈ శాసనం చెబుతోంది. రహిపేయ దొనే” - ఒక రైతు కల, ఒక నాయకుని కీర్తి ఆ శాసనం కథ చెప్పింది. హోలకల్‌కు చెందిన గడేయ నాయకుని కుమారుడు ,చిక్క బొమ్మయ్య నాయకుడు అనే ధర్మపరుడు తన సొంత ఖర్చుతో కుందుర్పిలో “రహిపేయ దొనే” అనే చెరువును తవ్వించాడు. క్రీ.శ. 1344 లోనే వ్యవసాయమే ప్రాణమని, నీరే నిధి అని తెలిసిన గొప్ప ఆలోచన అది. ఆ రోజు చిక్క బొమ్మయ్య నాయకుడు వేసిన ప్రతి పార వేటు. ఈ రోజు మన కుందుర్పి గ్రామంలో ప్రతి రైతు పొలంలో బంగారు పంటగా మారింది. ఈసందర్భంగా

**-చరిత్రకారుల మాటల్లో:** 700 ఏళ్ల క్రితమే కుందుర్పిలో నీటిపారుదలకు ఇచ్చిన ప్రాధాన్యం అద్భుతం. హోయసాలుల పాలనలో ప్రజాహితమే పాలన అనే సూత్రం కుందుర్పి శాసనంలో కనిపిస్తోంది. ఈ శాసనం అనంతపురం జిల్లా చరిత్రలో ఒక మైలురాయి” అని చరిత్రకారులు, మేదావులు,సినీయరు జర్నలిస్టు లు అంటున్నారు.

**ఇప్పుడు మన బాధ్యత:** 700 ఏళ్లుగా వర్షం, ఎండ, గాలి తట్టుకొని నిలబడిన ఆ శాసనాన్ని ఇప్పుడు మనం కాపాడుకోవాలి. పురాతత్వ శాఖ అధికారులు స్పందించి రక్షణ కల్పించాలి. ఇప్పటికే ఆనేక సారులు కుందుర్పికోట చరిత్ర పైన కథనాలు ప్రచురించిన విషయం పాఠకులకు విదితమే. అయితే ఆ వార్త కథనాలుకు జిల్లాకలెక్టర్, పురావస్తు ప్రదర్శన శాల ఏడి అధికారులు స్పందించి, కుందుర్పి కొండను అత్యంత ప్రాధాన్యత సంతరించు కోవడంతో, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి రూ,40,00,000లు నిధులు మంజూరుకు ప్రతిపాదనలు ప్రభుత్వంకు నివేదికను చేరవేయగా నిదులు మంజూరు చేసిందని ఆ శాఖ అధికారులు ప్రపంచ పర్యాట దినోత్సవం సందర్భంగా చెప్పారు. కుందుర్పి కొండకోట, హోయసాల శాసనం, చెరువు - ఈ మూడూ కలిస్తే కుందుర్పి ఒక చారిత్రక పర్యాటక కేంద్రంగా మారడం ఖాయం. ఆ దిశగా అడుగులు ప్రయత్నాలును ప్రభుత్వం జోరుగా కొనసాగుతోంది. సముద్రం భూమట్టానికి మూడువేల అడుగుల ఎత్తులో కుందుర్పి గ్రామ దేవత మూర్తి శ్రీ కుందుర్పమ్మ స్వయంభువుగా వెలసినది.కొండలో బురజలు,కోటలు,అనేక కొలనులు ,రాజుపీఠం,గరడిఇల్లు, ధాన్యాగారం, రాతిఫిరంగు శాసనం, నిధి నిక్షేపాలు అపారంగా అనాడు ఉన్నట్టు పూర్వీకులచే సమాచారం తెలుస్తుంది. ఏది ఏమైనా జిల్లాలోనే కుందుర్పి కొండ అత్యంత ఘన చరిత్రకు నిలయము అయిన భవిష్యత్ లో గొప్ప పర్యాటక కేంద్ర ప్రాంతంగా అభివృద్ధి బాటలో ముందుకు పయనించాలని మన మంరం ఆశిద్దాం.





## పరిసరాల పరిశుభ్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే కందికుంట

**కదిరి జూన్ 20 మనం న్యూస్:** పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ పి అజయ్ కుమార్ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరై మున్సిపల్ ఆఫీస్ నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు పారిశుధ్య వీల్ బారోస్ లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తో పాటు టిడిపి నాయకులు కే ఎస్ బహుద్దిన్ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ , మాజీ కౌన్సిలర్లు ఇస్మాయిల్ జిలాన్ పిచ్చిలి శంకర ఖాసిం మున్సిపల్,అధికారులు, సిబ్బంది,టీడీపి నాయకులు , పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కూటమి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు



**–ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ**

**హిందూపురం (మనం న్యూస్) జూన్ 20:** రెండేళ్ల కూటమి సుపరిపాలన విజయోత్సవ సభ సందర్భంగా హిందూపురం పట్టణంలో శుక్రవారం నిర్వహించిన భారీ ర్యాలీ మరియు బహిరంగ సభ దిగ్విజయం చేయడంలో కీలక పాత్ర పోషించిన టీడీపీ జనసేన, బిజెపి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందరికీ పేరు, పేరునా ధన్యవాదాలు తెలియచేస్తున్నానని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పష్టం చేశారు.హిందూపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని ఆదరిస్తున్న ప్రజానీకానికి ధన్యవాదములు తెలియచేస్తు మీ సంక్షేమం , శ్రేయస్సు కోసం, నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తానని , మీరు మా కుటుంబం పట్ల చూపిస్తున్న ప్రేమాభిమానాలు మరువలేనివి, మీ ఆధారాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాను.హిందూపురం నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమంలో మీ మద్దతూ కావాలని కోరుతూ, రాబోయే రోజుల్లో కూటమి కుటుంబ సభ్యులు మరిన్ని అద్భుతమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని కోరుకుంటూ మీ అందరికి మరొక్కసారి ధన్యవాదాలు తెలియచేస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## రెవెన్యూ శాఖ ఔన్నత్యాన్ని మెరుగుకు కృషి చేయాలి

**– ఘనంగా రెవెన్యూ దినోత్సవం**



**కుందుర్పి జూన్ 20 మనం న్యూస్ :** రెవిన్యూ ఉద్యోగి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా ఆ శాఖ ఔన్నత్యాన్ని మెరుగుపరిచేలా అంకితభావంతో పనిచేసేలా కృషి చేయాలని ,కుందుర్పి మండల తాసిల్దార్, దాసరి, ఓబులేష్ రెవెన్యూ సిబ్బందికి సూచించారు. శనివారం మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ దినోత్సవాన్ని అధికారులు ప్రజలు రైతులు అత్యంత ఘనంగా నిర్వహించారు. తొలత సమావేశ సభను ఆరటి, మామిడి పచ్చటి తోరణాలతో సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్, ఓబులేసు, డిప్యూటీ తాసిల్దార్ స్వామి, లు మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం రాకమునకు ఈస్ట్ ఇండియన్ పాలన సాగుతుండేదని చెప్పారు. చరిత్ర ప్రకారం రాజరికం నుంచి రెవెన్యూ పాలన ఉన్నప్పటికీ, బ్రిటిష్ పాలనలో అప్పటి పాలకు 1786లో రెవెన్యూ బోర్డును అధికారికంగా చట్టబద్ధంగా ఏర్పాటు చేశారన్నారు. అనంతపురం తొలి కలెక్టరు సర్ మన్రో 1800- 1807వరకు రైతు వారి వ్యవస్థ ఆంధ్రుడిగా కలెక్టర్ మాన్రో పనిచేశారని గుర్తు చేశారు. ఖమ్మం నియోజకవర్గంలోని పాల్వంచ పరుగులు తాసిల్దార్ కంచర్ల గోపన్న లేదా, శ్రీరామదాసు క్రీస్తు శకం 1620-1688 వరకు పనిచేశారు. అప్పటినుంచి నేటిదాకా రెవిన్యూ శాఖ 238 ఏళ్లగా నిరంతరం ప్రజలకు రైతులకు అనేక సేవలను గ్రామ రెవెన్యూ అధికారి స్థాయినిచే జిల్లా కలెక్టర్ స్థాయి దాకా పనిచేస్తున్నారన్నారు. రెవిన్యూ ఉద్యోగం 24 గంటలు ప్రజాసేవలోనే ఉంటూ, వారి కుటుంబాలకు సైతం సరైన సమయం ఇవ్వలేని స్థితిలో బోర్డులోని సైనికులులా శ్రమిస్తున్నారన్నారు. వ్యక్తి జననం నుండి మరణం దాకా దైవానందిన జీవితంలో అనుసంధానంగా రెవెన్యూ ఉద్యోగులు పనిచేస్తారన్నారు. రెవెన్యూ శాఖ ప్రజల అందించే అవకాశాలు వివిధ ప్రజల కోసం రెవెన్యూ ధ్రువీకరణ పత్రాలు అంశాల పైన అవగాహన కల్పించాలని ప్రభుత్వం ఆదేశించింద అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే ప్రత్యేక జూన్ 20న రెవెన్యూ దినోత్సవం మండల స్థాయిలో నిర్వహిస్తారన్నారు. అహర్నిశలు ప్రజాసేవలోని నిమగ్నమై రెవెన్యూ శాఖ ఉద్యోగులు ఈ రెవెన్యూ దినోత్సవం గుర్తింపు ఇవ్వడం హర్షనీయమన్నారు. ఈ శాఖలో ప్రజలకు చేరవేసే రెవెన్యూ సేవలపై రైతులకు ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈసమావేశం దోహదపడుతుందన్నారు. ప్రజలకు జవాబుదారులను బాధ్యత వేగంగా సేవలు చేరవేసేలా సుపరి పాలన అందించడానికి ప్రతి రెవిన్యూ ఉద్యోగి బాధ్యతలు పనిచేయాలని సూచించారు. ఆనాటి భక్త రామదాసు తాసిల్దార్ నీతి, నిజాయితీ ,చిత్తశుద్ధిని చాటుకున్నారని పేర్కొన్నారు.ఆయన ఆదర్శంగా తీసుకుని ముందుకు పయనించాలని అధికారులుకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,, శ్రీనివాసులు, అజిత్ కుమార్, నాగరాజు, రాజశేఖర్, పార్వతమ్మ, డిప్యూటీ ఈ సర్వే తాసిల్దార్, గణేష్, వి ఆర్ ఎలు, సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా కొండూరు వేణుగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

- **ప్రభుత్వ ఆసుపత్రికి రూ.4 లక్షల వైద్య పరికరాల విరాళం**
- **ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం**
- **అభిమానుల మధ్య ఘనంగా వేడుకలు**

హిందూపురం (మనం న్యూస్) జూన్ 20:



ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన సీనియర్ రాజకీయ నాయకుడు, జనహృదయనేత కొండూరు వేణుగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు హిందూపురం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా అభిమానులు, నాయకులు, కార్యకర్తలు వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కొండూరు వేణుగోపాల్ రెడ్డి హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి సుమారు రూ.4 లక్షల విలువైన పేషెంట్ మానిటర్ పరికరాలను సొంత నిధులతో అందజేశారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది ఆయన సేవాభావాన్ని ప్రశంసించారు.

**జర్నలిస్టుల సంక్షేమానికి అండగా**

సమాజం, ప్రజలు, పాలకుల మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి తనవంతు సహకారంగా హిందూపురం ప్రెస్ క్లబ్ తొలి అంతస్తు భవన నిర్మాణానికి ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ఆవరణలో భవన నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం జర్నలిస్టులు ఆయనకు కృతజ్ఞతల తెలుపుతూ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**పెద్దఎత్తున తరలివచ్చిన అభిమానులు**

అనంతరం పట్టణంలోని కోల్డ్ స్టోరేజ్‌లో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మెంబెర్ కెటి శ్రీధర్, మాజీ మునిసిపల్ చైర్మన్ బలరామి రెడ్డి, మాజీ కౌన్సిలర్లు జయప్ప, నీలూరి వెంకటరాముడు, డి. నాగభూషణా రెడ్డి, లేపాక్షి మాజీ ఎంపీపీ నారాయణస్వామి, మాజీ జెడ్పిటిసి బాణాల శ్రీనివాస్ రెడ్డి, చిలమత్తూరు మండల నాయకులు కొడికొండ రాజారెడ్డి, శెట్టిపల్లి జగన్మోహన్ రెడ్డి, శంకరప్ప, రాష్ట్ర సహాయ కార్యదర్శి కోటిపి హనుమంత రెడ్డి, బెంగళూరు వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ కోటిపి బసిరెడ్డి, ప్రముఖ వ్యాపార వేత్తలు కృపాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,రూరల్ వైసిపి నాయకులు సుధాకర్ రెడ్డి, పురుషోత్తమ రెడ్డి, పట్టణ వైసిపి నాయకులు ఫిరోజ్ అహ్మద్, రామ్మూర్తి, జుబేర్, సోమశేఖర్ రెడ్డి, ఇలియాజ్, మార్కెట్ చాంద్, సిపిఐ వినోద్, కార్మిక నాయకుడు రవికుమార్, నవీన్ రావణ్ మరియు నియోజకవర్గంలోని లేపాక్షి, చిలమత్తూరు మండలాలకు చెందిన అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు, వీరి సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. నిస్వార్థ రాజకీయ నాయకుడిగా పేరుగాంచిన వేణుగోపాల్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో తన రాజకీయ జీవితాన్ని విజయవంతంగా కొనసాగించాలని వందలాది మంది అభిమానులు, నాయకులు ఆకాంక్షించారు.

**సేవా రాజకీయాలకు నిదర్శనం**

ప్రజాసేవ, సామాజిక బాధ్యత, రాజకీయ విలువలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్న కొండూరు వేణుగోపాల్ రెడ్డి మరిన్ని సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేయాలని అభిమానులు, నాయకులు ఆకాంక్షించారు. ఆయన చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.







## నేర నియంత్రణలో ప్రతిభ.. గోరంట్ల సీఐ శేఖర్‌కు ఎస్పీ ప్రశంసాపత్రం

**– జిల్లా స్థాయిలో ఉత్తమ పోలీసింగ్‌కు గుర్తింపుగా సీఐ శేఖర్‌కు నగదు రివార్డు**



**గోరంట్ల జూన్ 21 మనం న్యూస్ :** జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపడంతో పాటు నేర నియంత్రణలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. పెనుకొండలోని ఎన్ గార్డెన్ కన్వెన్షన్ హాల్‌లో జిల్లాలోని అన్ని సబ్‌డివిజన్ల పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఆయన నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల పురోగతి, ప్రజా భద్రత, సైబర్ నేరాల నివారణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ నేర కేసుల దర్యాప్తు, నేర నియంత్రణ, ప్రజా భద్రత కార్యక్రమాల్లో విశేష ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రశంసాపత్రాలు, నగదు రివార్డులతో సత్కరించారు. వారిలో గోరంట్ల సీఐ శేఖర్ ప్రత్యేక గుర్తింపు పొందారు.గోరంట్ల సర్కిల్ పరిధిలో నేరాల నియంత్రణ, కేసుల ఛేదన, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంలో సీఐ శేఖర్ చూపిన కృషిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన అధికారుల జాబితాలో స్థానం దక్కించుకున్న ఆయనకు ప్రశంసాపత్రం, నగదు రివార్డు అందజేశారు.సీఐ శేఖర్ సేవలను కొనియాడిన ఎస్పీ, ఇదే స్ఫూర్తితో మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు భద్రత కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా సహచర అధికారులు, పోలీసు సిబ్బంది, గోరంట్ల మండల ప్రజలు, రాజకీయ నాయకులు సీఐ శేఖర్‌కు అభినందనలు తెలిపారు.

## సత్య సాయి జిల్లా పాలిసెట్ 2026 అభ్యర్థులకు కదిరిలో కౌన్సిలింగ్ సెంటర్

**కదిరి రూరల్ జూన్ 20 మనం న్యూస్:** కదిరి పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను 2026 పాలిసెట్ కౌన్సిలింగ్ సెంటర్ గా ప్రభుత్వం ఆమోదించి నట్లు కళాశాల ప్రిన్సిపల్ పి భాస్కర్ తెలిపారు. ఈ ఏడాది పాలిసెట్ కౌన్సిలింగ్ కోసం విద్యార్థులు సుదీర ప్రాంతాలకు వెళ్లే అభ్యర్థులు. ఈ సదవకాశాన్ని వినియోగించుకోగలరని. కదిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ పి. భాస్కర్ వెల్లడించారు. పాలిసెట్- 2026 అభ్యర్థులు ఆన్ లైన్ ద్వారా సర్టిఫికెట్లు ధ్రువీకరణలో గాని. నిర్నిత సమయంలో ఫీజు కట్టడంలో గాని. ఏమైనా ఇబ్బందులు పడి విద్యార్థి యొక్క సమాచారాన్ని మార్పు చేసుకోవాలన్న. వెబ్ ఆప్షన్ ఇవ్వడంలో గానీ ఏమైనా ఇబ్బందులు ఎదురైనా కౌన్సిలింగ్ ప్రక్రియ లో ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్న వారందరూ కదిరి పాలిటెక్ని కళాశాలను సంప్రదించగలరు. కౌన్సిలింగ్ తేదీల కొరకు http://polycet.ap.gov.in వెబ్ సైట్ ను లేదా 9010222 175 నెంబర్ ను లేదా కళాశాల ప్రిన్సిపాల్ ను సంప్రదించా లన్నారు.





# రైతులకు చెప్పిన సమయానికి అన్నదాత సుఖీభవ అందిస్తూ అండగా నిలుస్తోంది కూటమి ప్రభుత్వం..

**–ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**
**–రైతులకు అండగా నిలుస్తున్న ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు.**
**– ప్రతి విద్యార్థిని ప్రభుత్వ బడుల్లో చేర్పించండి**

**కళ్యాణదుర్గం జూన్ 20 మనం న్యూస్ :** పట్టణంలోని ప్రజావేదిక నందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా రైతులకు అందిస్తున్న పీఎమ్ కిసాన్ 23వ విడత అన్నదాత సుఖీభవ ఈ ఏడాది మొదటి విడత నిధులను రైతు ఖాతాల్లోకి విడుదల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , ఆర్డీఓ వసంత్ బాబు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, కృషి విజ్ఞానకేంద్రం ప్రధాన శాస్త్రవేత్త చంద్రాయుడు, ఏడీఏ యల్లప్ప, సీనియర్ నాయకులు చౌలం మల్లికార్జున, కర్లకుంట రామాంజనేయులు, ఆవుల తిప్పేస్వామి, మండల పార్టీ అధ్యక్షులు పాలబండ్ల శ్రీరాములు, ధనుంజయ, మాదినేని మురళి, సింగిల్ విండో చైర్మన్ మల్లిపల్లి నారాయణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, మాజీ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ డీకే రామాంజనేయులు, మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప, మార్కెట్ యార్డు డైరెక్టర్లు ఓబయ్య, కుబేర్ యాదవ్, పార్లమెంట్ కార్యదర్శి షామీర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు జయం ఫణి, గౌని శ్రీనివాసులు రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మహాలక్ష్మి, గోపాల్, గోళ్ళ వాటర్ షెడ్ చైర్మన్ బొజ్జన్న, మాజీ సర్పంచులు రాఘవేంద్ర బాబు, లాల్ కృష్ణ, గోవిందరెడ్డి, నాయకులు గొర్ల గోవిందరాజులు, తలారి ఎర్రిస్వామి, రామరాజు, లింగప్ప, నాగన్న, దొణస్వామి, మల్లారెడ్డి, స్థానిక రైతులు, టీడీపీ నాయకులతో కలసి పాల్గొన్నారు..ఈ సందర్బంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 46,85,838 మంది రైతులకు 3125.47కోట్ల రూపాయలు లబ్ది చేకూరనుండగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 50595 మంది రైతులకు 34.93కోట్ల రూపాయలు రైతులకు వారి ఖాతాల్లోకి జమ చేయడం హర్షనీయమన్నారు..గత వైసీపీ ప్రభుత్వంలో కేవలం 42 లక్షల మందికి మాత్రమే అది కూడా కేంద్ర ప్రభుత్వం 6000 రూపాయలు అందిస్తే దానికి 7500 కలిపి 13500 ఇచ్చి గొప్పలు చెప్పుకున్నారు..సకాలంలో వర్షాలు లేక పెట్టిన పెట్టుబడులు చేతికి అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వారికి అండగా ఉండాల్సిన అవసరం ఉంది.కలకత్తాలో మన దేశ ప్రధాని పీఎమ్ కిసాన్ విడుదల చేయనుండగా మన రాష్ట్రంలో చిలకలూరిపేటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల ఖాతాల్లోకి నిధులు జమ చేయనుండగా మనం కళ్యాణదుర్గంలో ప్రారంభిస్తున్నాం..నిన్నటి రోజున విజయోత్సవ సభలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ దృష్టికి బీటీపీ ప్రాజెక్ట్ సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని కోరాం..అందుకు వారు కూడా సమాధానంగా తప్పకుండా 2028 నాటి కల్లా బీటీపీ ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని తెలిపారు.. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు నీళ్లు వస్తే తద్వారా చెరువులకు నీళ్లు ఇవ్వడం వాటికి అనుబందంగా ఒకటి లేదా రెండు రిజర్వాయర్లు నిర్మించుకోగలిగితే భూగర్భజలాలు పెరిగి ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది..ఉమ్మడి జిల్లాలో సత్యసాయి తాగునీటి పథకం రాక మునుపు గ్రామాల్లో తాగునీటికి అనేక ఇబ్బందులు ఉండేవని నాడు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే సత్యసాయి బాబా తాగునీటి పథకం ఏర్పాటు చేసి జిల్లాలో ప్రతి గ్రామానికి తాగునీరు అందించి భగీరతుడుగా నిలిస్తే నేడు సాగు తాగు నీటిని ప్రతి ప్రాంతానికి అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపర భగీరథుడిగా నిలిచిపోతారన్నారు. మన దేశ ప్రధాని కి అందించి మన ప్రాంతంలో పండే పంట విశిష్టత తెలిపి తినమని కోరితే మోడీ వాటిని తిని నిజంగా చాలా అద్భుతంగా ఉన్నాయని మెచ్చుకున్నారు అంటే మన రైతులు పండించే పంటలు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చారు..జులై ఒకటో తేదీ నుంచి జీరామ్ జీ పథకం ప్రారంభమవుతుందని చాలా మంచి పథకం కాబోతోందని, మరో 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం కొనసాగితే రాష్ట్రంతో పాటు మన నియోజకవర్గం కూడా పూర్తి అభివృద్ధి చెందుతుందన్నారు..ప్రభుత్వ బడుల్లో పూర్తి ఉచితంగా నాణ్యమైన విద్య అందుతోందని ప్రతి విద్యార్థి కూడా ప్రభుత్వ బడుల్లో చేరాలని పేర్కొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం
## : ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం.

**గుత్తి, జూన్ 20 మనం న్యూస్:**



గుత్తి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆయన తనయుడు గుత్తి--పామిడి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్‌తో కలిసి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రతి వారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేస్తే వెంటనే పరిష్కారం అయ్యే అంశాలపై సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని చెప్పారు. దీర్ఘకాలిక సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను తెలియజేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో గుత్తి పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ కమిటీల సభ్యులు మరియు అధికారులు పాల్గొన్నారు.



# ఫ్రీకాట్ బి మిల్స్ లిమిటెడ్ పరిశ్రమ భూములను అమ్మకాన్ని వెంటనే ఆపాలి

**–ఏఐటీయుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ డిమాండ్**




**హిందూపురం (మనం న్యూస్) జూన్ 20 :** శ్రీ సత్య సాయి జిల్లా కొడిగేనహళ్ళి వద్ద ఉన్న ఫ్రీకాట్ బి మిల్స్ లిమిటెడ్ పరిశ్రమ గేట్ ముందు ఏఐటియుసి ఆధ్వర్యంలో ధార్న కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, ఫ్రికాట్ 'బి' మిల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మారుతి రెడ్డి మాట్లాడుతూ మిల్లు కార్మికులకు న్యాయం జరిగే వరకూ పరిశ్రమ భూములు ఎటువంటి వ్యాపారాలు లావాదేవీలు జరగకూడదని ఇంకా మిగిలిన 202 మంది కార్మికులకు సెటిల్మెంట్ చేయాలని యాజమాన్యం మరియు కార్మిక శాఖ అధికారులు నిర్లక్ష్యం విడనాడాలని కార్మికులకు అన్యాయం చేస్తున్నారని సెటిల్మెంట్ చేయకపోతే హైకోర్టు నందు న్యాయపోరాటం చేయడానికి ఏఐటియుసి సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ప్రికాట్ బి మిల్లు ఎంప్లాయిస్ యూనియన్ కోశాధికారి రంగప్ప, ఏఐటియుసీ తాలూకా ఉపాధ్యక్షుడు సమీవుల్లా, సహాయ కార్యదర్శి సిద్ధగిరి సురేష్, ఏఐటియుసి నాయకులు హుస్సేన్, అల్లాబకాష్, రామంజి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో పాల్గొన్న డేగల కృష్ణమూర్తి



**శింగనమల జూన్ 20 మనంన్యూస్:** శింగన మల మండలం గుమ్మేపల్లి గ్రామపంచాయతీ లోని గుమ్మేపల్లి 53వ బూతు ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో శిశీగనమల నియోజకవర్గం (ాx=) అబ్జర్వర్ డేగల కృష్ణమూర్తి బి ఎల్ ఓ బి ఎల్ ఏ లతో కలిసి ఓటర్స్ వెరిఫికేషన్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డేగల శ్రీనివాసులు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యా సంస్థల పుస్తకాలు విక్రయాలపై చర్యలు తీసుకోవాలి

**– మండల విద్యాధికారికి**
**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర వినతి**




**ఓడి చెరువు,జూన్ 20,మనం న్యూస్ :**
మండలం లోని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ షూ విక్రయిస్తున్న పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర శనివారం ఎంఈఓలు సురేష్,రమణ లకు వినతిపత్రం కోరారు.ఈ సందర్భంగా మహేంద్ర మాట్లాడుతూ ఓడి చెరువు లోనిప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, యూనిఫాంలు, షూలను తమ ద్వారానే కొనుగోలు చేయాలని ఒత్తిడి తేవడం వల్ల తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు తమకు నచ్చిన దుకాణాల్లో, తక్కువ ధరలకు లభించే పుస్తకాలు,యూనిఫాంలు, షూలను కొనుగోలు చేసే స్వేచ్ఛను ఇవ్వాలన్నారు. విద్యాశాఖ అధికారులు ఈ అంశంపై విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల ఎదుట ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కిషోర్ ,భగవాన్, అభిషేక్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

**మహిళా నేతలతో కలసి కేక్ కట్ చేయించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**

**కళ్యాణదుర్గం టౌన్.జూన్ 20మనం న్యూస్**

ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సతీమణి శ్రీమతి నారా భువనేశ్వరి పుట్టినరోజు సందర్బంగా ప్రజావేదిక నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మహిళా నేతలతో కలసి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు..కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి, మాజీ కౌన్సిలర్లు కోనంకి అమరబిందు, మహాలక్ష్మి, ప్రియదర్శిని, అరుణ కుమారి, మమత, అనసూయ తదితర మహిళా నేతలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రెండు లక్షల వరకు రైతు కు. పంట .రుణాలు మాఫీ చేసి ప్రభుత్వం. ఆత్మహత్యల నుండి రైతాంగాన్ని కాపాడాలి

**పెద్దవడుగూరు జూన్ 20 మనం న్యూస్ :** . ప్రభుత్వం.రైతుకు రెండు లక్షల వరకు. పంట రుణాలు మాఫీ చేసి ఆత్మ హత్యల నుండి. రైతంగాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని సిపిఐ డిమాండ్ చేసింది. శనివారం. సిపిఐ ఆధ్వర్యంలో. మండల కేంద్రంలోని. యూనియన్ బ్యాంకు దగ్గర. సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో. జిల్లా ఉపాధ్యక్షులు. వి వెంకటరాముడు యాదవ్ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా. జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ

రైతు సంఘం,కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలోఈనెల 30వ తారీఖున చలో విజయవాడ కార్యక్రమానికి.రైతులు కౌలు రైతుల పరిష్కారం కొరకు..తరలివచ్చి జయప్రదం చేయాలని. ఎన్నికల హామీలలో భాగంగా కౌలు రైతులకు కూటమి ప్రభుత్వం సులభ తరంగా గుర్తింపు కార్డులు క్రాప్ కల్టివేషన్ రైట్స్ కార్డులు జారీ చేయాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ల కాలం గడిచినప్పటికీ రైతులకు.పంట రుణాలు వడ్డీ రాయితీ. ఇవ్వలేదని. కనుక గడిచిన రెండు సంవత్సరాల. రైతులకు ఇవ్వాల్సిన వడ్డీ రాయితీ 500 కోట్లు బకాయిలను. రైతుల.ఖాతాలో జమ చేయాలని. లేదంటే. రైతుల పక్షాన. పెద్ద ఎత్తున. సిపిఐ పార్టీ.ఉద్యమాలతో.. ముందుకు వెళుతుందని కాబట్టి. రైతులకు రెండు లక్షల వరకు మాఫీ చేసి. రైతులను ఆదుకోవాలని. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వడుగురు నారాయణ సిపిఐ మండల సహాయ కార్యదర్శి రంగస్వామి, సిపిఐ రైతు సంఘం నాయకులు అల్లా బకాష్, హుస్సేన్ పీరా సుధాకర్ గౌడ్, ముత్యాల రెడ్డి,రైతులు కౌలు రైతులు పాల్గొన్నారు.





## అర్హులైన ప్రతి ఓటరికి జాబితాలో స్థానం కల్పించాలి

**– రాజకీయ పార్టీల నాయకులతో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సమీక్ష**

**పుట్టపర్తి, జూన్ 20 మనం న్యూస్ :** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ ఎ. శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఓటరు పేరు నమోదు కావడంతో పాటు అనర్హుల పేర్లు తొలగించే ప్రక్రియలో రాజకీయ పార్టీలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు నిర్మాణాత్మకంగా సహకరించాలని కోరారు. బూత్ స్థాయిలో బీఎల్‌వోలు నిర్వహిస్తున్న ఎన్యుమరేషన్ ప్రక్రియ, ఓటరు జాబితా నవీకరణ కార్యక్రమాలపై రాజకీయ పార్టీల నాయకుల అభిప్రాయాలు, సూచనలను కలెక్టర్ స్వీకరించారు. ఎన్నికల వ్యవస్థను మరింత పారదర్శకంగా, ప్రజలకు చేరువ చేసే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, పెనుకొండ ఆర్డీవో ఆనంద్‌కుమార్, కదిరి ఆర్డీవో కళావతి, ఎస్‌డీసీ డిప్యూటీ తహసీల్దార్ రాజకుమారి, సర్వశిక్షా అభియాన్ ఏ. వెంకటేశ్వర్లు, వివిధ మండలాల తహసీల్దార్లు, ఎన్నికల విభాగ అధికారులు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సామకోటి ఆదినారాయణతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



## టిడిపిలో పలువురి చేరిక

**కదిరి జూన్ 20 మనంన్యూస్:** తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కదిరి శాసనసభ్యులు కంది కుంట వెంకటప్రసాద్ నాయకత్వానికి ఆకర్షితులై టీడీపి లోకి 24వ వార్డు వైసీపీ ఇంచార్జ సమీర్ ఖాన్ వారి మిత్రబృందం శనివారం చేరారు. 24వ వార్డు వైసీపీ ఇంచార్జ్ సమీర్ ఖాన్ అధ్వర్యంలో పెద్దఎత్తున టీడీపీ పార్టీ లో చేరిన వారిని టీడీపీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పార్టీలో చేరిన వారు నజీర్ ఖాన్, యూనుస్, ఐస్ బాబ్జన్,కటిక ఇబ్రాహీం, అల్లబక్షు,రిజ్వాన్, హస్ను, అబిద్, జావిద్, నవాజ్,తదితరులు పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి శ్రీరామరక్ష

**అమడగూర. జూన్, 20 మనం న్యూస్:** అమడగూరు మండల కేంద్రంలోని పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి శ్రీరామరక్ష స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర, కార్యక్రమం నిర్వహించారు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకుఅమడగూరు మండలంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఎంపీడీవో శకుంతల మాట్లాడుతూ, ప్రతి పౌరుడు రోజు కొంత సమయం కేటాయించి పరిశుభ్రత కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు, అందులో,భాగంగా అమడగూరు బస్టాండ్ ఏరియా చెత్త కేంద్రం దగ్గర ప్రతిజ్ఞ చేసి మొక్కలు నాటారు స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమం నిర్వహించారు శనివారం పరిశుభ్రత నిర్వహణ పరిరక్షణపై అక్కడ ఉన్నటువంటి,చికెన్ సెంటర్ల నిర్వాహకులకు హోటల్ యజమానులకు అంగడి నిర్వహణకు అవగాహన మరియు చేత్త రోడ్డుపై, వేయకుండా వారికి తెలియజేసినట్లు చెప్పారు అధికారుల మాటలు వినకుండా అక్కడ వ్యర్థ పదార్థాలు వేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో , ఈఓఆర్‌డి, రాజశేఖర్ పంచాయతీ కార్యదర్శి మమత, అధికారులు గట్టిగా వార్నింగ్ ఇచ్చినట్లు తెలియజేశారు అంతేకాకుండా బస్టాండ్ ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివిధ పరిసరాలు బాగుంటేనే ప్రజలు ఆరోగ్యంగా జీవించగలుగుతారు మన పరిసరాల పరిశుభ్రత మన ఆరోగ్యా,భద్రతకు శ్రీరామరక్ష వంటిది అని అధికారులు పేర్కొన్నారు బస్టాండ్ చుట్టుపక్కల ఉన్నటువంటి వివిధ చెత్తాచెదారం , చికెన్ సెంటర్ల నిర్వాహకులు వేసినటువంటి కోడి పొట్టు, వ్యర్థ పదార్థాలు ఆసుపత్రికి వెళ్లే దారిలో వేయటంతో అక్కడ ఉన్నటువంటి ప్రజలకు దుర్వాసన వచ్చి చాలా ఇబ్బంది పడుతున్నారు వాటిని మరొకసారి వేయకుండా నిర్వాహకులకు తెలియజేసినట్లు అధికారులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శకుంతల, యు,ఓ ఆర్, డి, రాజశేఖర్, మద్దిలేటి రెడ్డి,పంచాయితీ, కార్యదర్శి మమత, ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజులు, పారిశుద్ధ కార్మికులు ప్రజలు,పాల్గొన్నారు.



## కొత్తచెరువులో ఘనంగా 'అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్' కార్యక్రమం

**-అన్నదాతకు అండగా ప్రభుత్వం..**
**రైతు ఖాతాల్లోకి తొలి విడతగా రూ.29.95 కోట్లు**
**-భూమిలేని కౌలు రైతులకూ రూ.20 వేల ఆర్థిక సాయం**
**- కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**
**-రైతుల ముఖాల్లో చిరునవ్వే ప్రభుత్వ లక్ష్యం**
**- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**
**-వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే దిశగా కూటమి ప్రభుత్వ అడుగులు -- పల్లె రఘునాథ్ రెడ్డి**



**కొత్తచెరువు జూన్ 20 మనం న్యూస్ :** రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్' పథకం కార్యక్రమం శనివారం కొత్తచెరువు తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ రైతు కుటుంబాల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి అర్హ రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. భూమి ఉన్న రైతులతో పాటు అర్హులైన భూమిలేని కౌలు రైతులకు కూడా ఈ పథకం వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ రైతుల ముఖాల్లో ఆనందం చూడటమే ప్రభుత్వ ధ్యేయమని, ఈ పెట్టుబడి సాయం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో మొత్తం 41,888 మంది అర్హ రైతులకు తొలి విడత కింద రూ.29.95 కోట్ల ఆర్థిక సాయం అందనున్నట్లు అధికారులు వెల్లడించారు. మండలాల వారీగా ఆమడగూరులో 5,956 మంది, బుక్కపట్నంలో 6,540 మంది, కొత్తచెరువులో 7,026 మంది, నల్లమాడలో 6,030 మంది, ఓడీసీలో 9,246 మంది, పుట్టపర్తిలో 7,090 మంది రైతులు లబ్ధి పొందనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నడక నేర్పిన చేయి.. నిలబడటం నేర్పిన ధైర్యం.. నాన్న జీవితానికి తొలి హీరో

**– కుటుంబానికి వెన్నెముక.. పిల్లలకు భరోసా**
**త్యాగానికి మరో పేరు – నాన్న**
**–నేడు నాన్న... జీవిత పుస్తకంలో చెరగని అధ్యాయం**
**– త్యాగం, ప్రేమ, బాధ్యతలకు ప్రతిరూపం తండ్రి**
**–ఫాదర్స్ డే సందర్భంగా నాన్న గురించి మనం లో ప్రత్యేక కథనం**



**గోరంట్ల జూన్ 20 మనం న్యూస్:** కుటుంబం అనే వృక్షానికి కనిపించని వేరులాంటివాడు నాన్న. ఆ వేర్లు బయటకు కనిపించకపోయినా చెట్టు నిలబడటానికి ఎంత ముఖ్యమో, కుటుంబం సంతోషంగా ఉండటానికి నాన్న అంతే ముఖ్యుడు. ప్రేమను ఎక్కువగా వ్యక్తం చేయకపోయినా, తన బాధ్యతల ద్వారా జీవితాంతం ప్రేమను చూపించే వ్యక్తి నాన్న. అమ్మ ప్రేమను మాటల్లో చెబుతుంది.. నాన్న ప్రేమను బాధ్యతల్లో చూపిస్తాడు. పిల్లల భవిష్యత్తు కోసం తన కలలను, కోరికలను సైతం పక్కన పెట్టి అహర్నిశలు శ్రమించే మహోన్నత వ్యక్తిత్వం తండ్రిది. కుటుంబం ఆనందంగా ఉండాలనే ఒకే లక్ష్యంతో కష్టాలను భరిస్తూ, ప్రతి అడుగులో అండగా నిలుస్తాడు. పిల్లలు చిన్నప్పుడు వేళ్లుపట్టి నడిపించేది నాన్నే. నడక నేర్పిన చేయి, జీవితంలో నిలబడటం నేర్పిన ధైర్యం కూడా నాన్నదే. సైకిల్ తొక్కడం నుంచి జీవితంలోని సవాళ్లను ఎదుర్కోవడం వరకు ప్రతి దశలో మార్గదర్శిగా నిలిచేది తండ్రే. ఓటమిని చూసి భయపడవద్దని, కష్టపడితే విజయం తప్పక వస్తుందని నేర్పేది కూడా నాన్నే. బయటకు కఠినంగా కనిపించినా, పిల్లల విజయంలో తన విజయాన్ని చూసుకుంటాడు. వారి ఆనందంలో తన ఆనందాన్ని వెతుక్కుంటాడు. తన అలసటను, అనారోగ్యాన్ని, సమస్యలను బయటకు చూపించకుండా కుటుంబం కోసం ఉదయం నుంచి రాత్రి వరకు శ్రమిస్తాడు. పిల్లల చిరునవ్వు కోసం ఎన్నో త్యాగాలు చేస్తూ, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాడు. నేటి వేగవంతమైన జీవితంలో తల్లిదండ్రులతో గడిపే సమయం తగ్గిపోతున్నా, వారి విలువ మాత్రం ఎప్పటికీ తగ్గదు. ముఖ్యంగా నాన్న ప్రేమ చాలా సందర్భాల్లో కనిపించదు కానీ ప్రతి అడుగులో ఉంటుంది. మనం అడగకముందే మన అవసరాలను గుర్తించి తీర్చే వ్యక్తి నాన్న. మన భవిష్యత్తు కోసం ఎన్నో రాత్రులు నిద్ర లేకుండా ఆలోచించే వ్యక్తి నాన్న. ఫాదర్స్ డే అనేది కేవలం ఒక వేడుక మాత్రమే కాదు. తండ్రి చేసిన త్యాగాలను, ఆయన చూపిన ప్రేమను, అందించిన విలువలను గుర్తు చేసుకునే రోజు. జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా, మన విజయానికి బలమైన పునాది వేసింది నాన్న అనే విషయాన్ని గుర్తుంచుకోవాల్సిన రోజు. ప్రతి కుటుంబానికి వెన్నెముక నాన్న... ప్రతి విజయానికి పునాది నాన్న... ప్రతి జీవితానికి తొలి హీరో నాన్న. ఈ ఫాదర్స్ డే సందర్భంగా ప్రతి తండ్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి ప్రేమకు, అంకితభావానికి, త్యాగానికి శిరసు వంచి వందనం చేద్దాం. ఎందుకంటే ప్రతి విజయవంతమైన వ్యక్తి వెనుక నాన్న అనే గొప్ప శక్తి ఉంటుంది. ట ప్రేమను చెప్పకపోయినా జీవితాంతం చూపించే వ్యక్తి నాన్న... ప్రతి విజయానికి కనిపించని పునాది నాన్న.

## రెవెన్యూ శాఖే పరిపాలనకు పునాది -- జేసీ మౌర్య భరద్వాజ్

**- విశ్రాంత రెవెన్యూ అధికారులకు ఘన సన్మానం**
**- ఉద్యోగుల సేవలకు ప్రశంసలు**
**-సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్న రెవెన్యూ దినోత్సవ వేడుకలు**

**పుట్టపర్తి, జూన్ 20 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి రెవెన్యూ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆధ్వర్యంలో, జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సేవలను కొనియాడుతూ పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ, ప్రజలకు నిరంతర సేవలు అందిస్తూ పరిపాలన వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న అతి పురాతన శాఖ రెవెన్యూ శాఖ అని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని రైతులకు మరింత పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. రెవెన్యూ శాఖలో విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన పలువురు అధికారులను, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అధికారులు, ఉద్యోగులు ప్రదర్శించిన పాటలు, నృత్యాలు, ఏకపాత్రాభినయాలు సభికులను అలరించాయి. కార్యక్రమంలో వివిధ రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, 32 మండలాల తహశీల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది, రెవెన్యూ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## ఆర్టీసీ బిజీ-10 బస్సు సేవలు పునరుద్ధరించాలి



– 20 రోజులుగా నిలిచిపోయిన సర్వీసుతో ప్రయాణికులకు ఇబ్బందులు

**కళ్యాణదుర్గం, జూన్ 20: మనం న్యూస్:** కళ్యాణదుర్గం డిపోకు చెందిన బిజీ–10 బస్సు సేవలను వెంటనే పునరుద్ధరించాలని ప్రయాణికులు, గ్రామస్తులు కోరుతున్నారు. గత 20 రోజులుగా ఈ బస్సు బెంగళూరుకు వెళ్లకపోవడం, అక్కడి నుంచి తిరిగి రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వారు మీడియాకు తెలిపారు. హిందూపురం, పావగడ, కంబదూరు, ములుగునూరు, కదిరిదేవరపల్లి తదితర గ్రామాల ప్రజలు మాట్లాడుతూ, ఉదయం అనంతపురానికి చేరుకోవడానికి ఈ బస్సు ఎంతో అనుకూలంగా ఉండేదని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు ఈ సర్వీసుపై ఎక్కువగా ఆధారపడేవారని తెలిపారు.నిండు గర్భిణీలు ఆసుపత్రులకు వెళ్లేందుకు, విద్యార్థులు పరీక్షల సమయంలో సమయానికి గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఈ బస్సు ఎంతో ఉపయోగకరంగా ఉండేదని మహిళలు తెలిపారు. ప్రస్తుతం సర్వీసు నిలిపివేయడంతో ప్రత్యామ్నాయ రవాణా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల కళ్యాణదుర్గం డిపో మేనేజర్ వెంటనే స్పందించి బిజీ–10 బస్సు సేవలను తిరిగి ప్రారంభించాలని ప్రజలు కోరారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ (ఆర్‌ఎం), స్థానిక ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

## హిందూపురంలో ఎస్ఐఆర్ ఓటర్ వెరిఫికేషన్ పరిశీలన..

– ప్రతి అర్హుడి పేరు జాబితాలో ఉండేలా చర్యలు



**హిందూపురం (మనం న్యూస్) జూన్ 20:** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని 4వ వార్డు త్యాగరాజు నగర్ ప్రాంతంలో నిర్వహిస్తున్న ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసులు, బాలాజీ పరిశీలించారు.ఈ సందర్భంగా బూత్ స్థాయిలో జరుగుతున్న ఓటర్ల ధృవీకరణ ప్రక్రియ, ఓటరు జాబితా వివరాలను వారు సమీక్షించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా చూడాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులు, పార్టీ ప్రతినిధులకు సూచించారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలాధారమని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించేందుకు ఈ కార్యక్రమం కీలకమని వారు పేర్కొన్నారు. ప్రజలు కూడా వెరిఫికేషన్ ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ అమర్, వార్డు ఇన్‌చార్జ్ అశోక్, బూత్ ఇన్‌చార్జిలు, బీఎల్‌ఓలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు ఓటరు వెరిఫికేషన్‌పై అవగాహన కల్పిస్తూ, ప్రజాస్వామ్య ప్రక్రియను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు నాయకులు తెలిపారు.

## ప్లాస్టిక్ వాడితే జరిమానా : ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి



**నల్లచెరువు, జూన్ 20 మనం న్యూస్ :** ప్లాస్టిక్ కవర్లను వాడితే జరిమానా తప్పదని ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి దుకాణదారులకు సూచించారు.స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "ప్లాస్టిక్ ఫ్రీ గవర్నెన్స్ అండ్ మార్కెట్స్" థీమ్ కింద శనివారం నల్లచెరువు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బస్టాండ్ ప్రాంతంలోని చిల్లర దుకాణాలు, హోటళ్లు, కాయగూరల బండ్లు తదితర వ్యాపార సంస్థలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిలిపివేయాలని గ్రామ పంచాయతీ అధికారుల ద్వారా దుకాణ దారులకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రమైన గ్రామాల లక్ష్యంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు తెలిపారు.ఇకపై ప్లాస్టిక్ కవర్లు, ఇతర సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు ఉపయోగించినట్లు గుర్తిస్తే నిబంధనల ప్రకారం అపరాధ రుసుము విధించనున్నట్లు హెచ్చరించారు. వ్యాపారులు, ప్రజలు వస్త్ర సంచులు, కాగితపు సంచులు వంటి ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీడీవో వెంకటరత్నం, ఎంఈవో తిరుపాల్ నాయక్, ఇరిగేషన్ ఏఈ అదేమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ బాబూరావు, ఏపీఓ మంజునాథ్, ఈసీ రమేష్, పంచాయతీ అభివృద్ధి అధికారి నరేష్, పంచాయతీ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

**పుట్టపర్తి, జూన్ 20 మనం న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సతీమణి, మాతృమూర్తి, సేవా కార్యక్రమాలకు చిరునామాగా నిలిచిన జన్మదిన వేడుకలు పుట్టపర్తిలో ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా పుట్టపర్తిలోని సత్యమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్న మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలను కొనసాగిస్తూ, ఎన్టీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వేలాది మందికి సేవలందిస్తున్న నారా భువనేశ్వరి సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు రామాంజనేయులు, సింగిల్ విండో డైరెక్టర్ ఆంజనేయులు, మైనార్టీ నాయకుడు షామీర్ బాషా, లింగప్ప చౌదరి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి సంబరాల చేసుకున్న మహిళా నాయకురాళ్ళు



**హిందూపురం (మనం న్యూస్) జూన్ 20:** ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదినం సందర్భంగా స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కార్యాలయం నందు శనివారం తెలుగు మహిళలు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.సీట్లు తినిపించుకుని ఆనందం వ్యక్తపరుచుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, మహిళా అధ్యక్షురాలు భారతి మాట్లాడుతూ నారా భువనమ్మ నారా చంద్రబాబునాయుడు సతీమణిగా ఉత్తమ గృహిణిగా కష్టసుఖాల్లో తోడునీడుగా ఉంది బాబు ఇంత స్థాయికి తీసుకురావడంలో భువనమ్మ పాత్ర మరువలేమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు అయిన సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ప్రజల్లో వైసీపీ ఆగడాలను ప్రజలకు తెలియజేసి నాయకత్వం పైన విశ్వాసం కల్పించి పార్టీ అధికారంలో రావడానికి ఆమెకు కూడా కృషి చేయడం గుర్తు చేసుకోవాలన్నారు. భువనమ్మ మరింత ఆరోగ్యంగా ఉంటూ బాబు విజయంలో తన పాత్ర పోషిస్తూ చల్లగా ఉండాలని ఆ దేవుడు కరుణా కృప కటాక్షం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంగన్వాడీ కార్యదర్శి వెంకట లక్ష్మీ మాజీ మహిళా కౌన్సిలర్లు సునీతారెడ్డి,రహమత్ బీ, దుర్గా మంజుల, నసీరా, బానురేష్మ బాను , నాగమణి మహిళలు రేణుకా ఫర్హాన తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అడుగులు.. ఎమ్మెల్యే అమిలినేని

ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం జూన్ 20 మనం న్యూస్ :** నియోజకవర్గంలో గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఎక్కడ చూసినా సమస్యలే ఉన్నాయని వాటిని అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. శనివారం ప్రజావేదిక నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రజాదర్బార్ పిర్యాదుల స్వీకార కార్యక్రమం నిర్వహించి పిర్యాదులు స్వీకరించారు.. సమస్యలతో వచ్చే ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం చేసేందుకు సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడి వారి సమస్య పరిష్కారం చేసేలా ఎమ్మెల్యే అమిలినేని చర్యలు చేపడుతున్నారు. కేవలం అధికారులకు చెప్పి వదిలేయకుండా తిరిగి అధికారుల నుంచి సమస్య పరిష్కారం అయిందా లేదా అని తిరిగి తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు..చాలా వరకు వైసీపీ ప్రభుత్వంలో అడ్డదిడ్డంగా చేసిన కబ్జాలు, రస్తా సమస్యలు, భూమి సర్వే సమస్యలు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ ల కోసమే అధికారుల చుట్టు తిరుగుతున్నారని నిత్యం సమస్యలతో వచ్చే వారి నుంచి వినతులు స్వీకరిస్తూ సంబంధిత అధికారులకు వాటిని పంపి సమస్య పరిష్కారం కోసం పనిచేస్తున్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్

**కళ్యాణదుర్గం, జూన్ 20: మనం న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కళ్యాణదుర్గంలోని శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్‌లో యోగా కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సమిష్టిగా యోగా ఆసనాలు ప్రదర్శించి యోగా పట్ల తమ ఆసక్తిని చాటిచెప్పారు. విద్యార్థులు ప్రత్యేక ఆకృతిలో అనే సందేశాన్ని రూపొందించి అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు వివిధ యోగా ఆసనాలు, శ్వాస వ్యాయామాలను ప్రదర్శించగా, యోగా వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని నిర్వాహకులు తెలిపారు. నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలిలో యోగా ప్రతి ఒక్కరికీ అవసరమని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె. సునీత సంగప్ప, అకాడెమిక్ డైరెక్టర్లు కె. సంగప్ప, కె. నరసింహాచారి, ప్రిన్సిపాల్ సి. విశ్వనాథ్, వైస్ ప్రిన్సిపాల్ సి. గంగాధర మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా దినోత్సవాన్ని విజయవంతం చేశారు.



## ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి....

- జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సి మల్లికార్జున



**శింగనమల జూన్ 20 మనం న్యూస్:** శింగనమల సిపిఐ కార్యాలయంలో సిపిఐ రైతు నియోజకవర్గ ఉమ్మడి సమావేశానికి కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటీ రామాంజనేయులు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున హాజరవుగా రైతు సంఘం,కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలోఈనెల 30వ తారీఖున చలో విజయవాడ రైతులు కౌలు రైతుల పరిష్కారం కొరకు తరలివచ్చి జయప్రదం చేయాలని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సి మల్లికార్జున, సింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి నారాయణస్వామి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్, సిపిఐ రైతు సంఘం ఉమ్మడి కార్యవర్గ సమావేశంలో పిలుపునివ్వడమైనది. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సి మల్లికార్జునమాట్లాడుతూ, జిల్లా రైతాంగం తీవ్ర సంక్షోభం కూరుకుపోయిందిఎన్నికల ముందు ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల గురించి పట్టించుకునే పరిస్థితి కనపడలేదు అందుకోసం రైతులు వ్యవసాయం సాగు చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేసి ఆత్మహత్యలను నుండి కాపాడాలని, గత రెండేళ్ల కాలంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించి పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ బకాయిలు 1200 కోట్లు తక్షణమే విడుదల చేయాలి వ్యవసాయ సంక్షోభం వలన అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న సుమారు 200 మంది బాధిత రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికి ఏడు లక్షలు చొప్పున మొత్తం 140 కోట్లు తక్షణమే 50 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు పదివేల రూపాయలు పెన్షన్ నెలకు అందించాలి ఎక్స్ గ్రేషియా చెల్లించాలి డాక్టర్‌మీా స్వామినాథన్ సిఫార్సులు మేరకు సీ2o50ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరలు చట్టబద్ధత కల్పించాలని, ఇటీవల పెరిగిన ఎరువులు పురుగుమందులు విత్తనాలు పెట్రోల్ డీజిల్ వ్యవసాయంత్ర పరికరాల ధరలు తగ్గించాలని పెరిగిన సాగు ఖర్చులు అనుగుణంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి పంట రుణాలు రైతులుకి అందించాలని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి గత రెండేళ్ల పంట రుణాలు వడ్డీ రాయితీ బకాయిలను రూ 500 కోట్లు రైతు ఖాతాలో జమ చేయాలని డిమాండ్స్. పై సమస్యల పరిష్కారం విజయవంతం కోసం రైతులు, కౌలు రైతులు జిల్లా వ్యాప్తంగా చలో విజయవాడ కార్యక్రమానికి ఈనెల 30వ తారీఖున తరలి రావాలని పిలుపు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శులు పెద్దయ్య, మధు యాదవ్, బండి రామకృష్ణ,రాముడు, సిపిఐ రైతు సంఘం నాయకులు చేనేత మధు, ఆనంద్, లలితమ్మ, రాము, శ్రీనివాసులు, తిరుపతయ్య, చికెన్ భాష, మునిస్వామి, సత్తార్ గోపాల్,వన్నూరు స్వామి, రామ సుబ్బారెడ్డి, గోపాల్, సద్దాం, అంజనమ్మ, పెద్ద పెద్దయ్య , సంజీవ రాయుడు, రైతులు కౌలు రైతులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి పార్టీ మొదటి కర్తవ్యం

**– అన్నదాత సుఖీభవ పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట**

**కదిరి, జూన్ 20 మనంన్యూస్:** అన్నదాత సుఖీభవ 2026-27 మొదటి విడత- పీఎం కిసాన్ 23వ విడతనిధుల విడుదల తలుపుల మండలం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా సాగుభూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి, అటవీ భూమి సాగుదారు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.14వేలు, పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వము రూ. 6వేలు ఎరసి సంవత్సరానికి రూ. 20 వేలు చొప్పున ఆర్థిక సహాయం రైతులకు అందజేస్తున్నాం. ఈ పథకం 02.08.2025 వ తేదీన ప్రారంభించి మొదటి విడతగా రూ. 5000/- అన్నదాత సుఖీభవ పథకం క్రింద మరియు రూ.2000/- పి.ఎం. కిసాన్ పథకం క్రింద అర్హులైన రైతులకు అందజేయడం జరిగినది మరియు అదేవిధంగా రెండో విడతగా రూ.5000/- అన్నదాత సుఖీభవ రూ.2000/- పిఎం కిసాన్ క్రింద 19.11.2025వ తేదీన రైతులకు అందజేయడం జరిగినది. తదుపరి 13.03.2026వ తేదీన రైతులకు అన్నదాత సుఖీభవ మూడవ విడతగా రూ.4000/- వేల రూపాయలు 22వ విడతగా 2000/- రూపాయలు పీఎం కిసాన్ క్రింద అందజేయడం జరిగినది. 2026 సంవత్సరంకు గాను మొదటి విడతగా రూ. 5000/- అన్నదాత సుఖీభవ పథకం క్రింద మరియు రూ.2000/- పి.ఎం. కిసాన్ పథకం క్రింద కదిరి నియోజకవర్గం వ్యాపంగా 47441 అర్హులైన రైతులకు 31.34/- మూడువేల నూట ముప్పై నాలుగు లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగింది అనంతరం 2026 ఖరీఫ్ సీజన్ కు గాను వేరుశెనగ,మరియు కంది విత్తనములు రైతులకుకదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పంపిణి చేసారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ: రైతులకు ఎన్నికల్లో హామీల్లో భాగంగా మాట ఇచ్చినవాటికన్నా ఎక్కువ రైతులకు డ్రిప్ లు సబ్సిడీ రుణాలు, యూరియా మొదలకు సకాలంలో అందిస్తూ రైతు బంధావుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేరు సంపాదించారాని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శ్యాక అధికారులు, మండల రైతులు, ప్రజా ప్రతినిధులు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.







# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**నల్లచెరువు జూన్ 20 మనం న్యూస్:** మండల పరిధిలోని పెద్దలంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు రమేష్ నాయుడు నూతన గృహప్రవేశ పూజా కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన గృహాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం రమేష్ నాయుడు, వారి సతీమణికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.గ్రామ అభివృద్ధికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చిగురుపాటి కుమారస్వామిని కలిసిన జిల్లా నాయకులు

**అమడగూరు జూన్ 20 మనం న్యూస్ :** జిల్లా కిసాన్. మోర్చా.నాయకులు అమడగూరు.మండల బిజెపి నాయకులు అనంతపురం జిల్లాలో ప్రకృతి వ్యవసాయ పర్యటన నిమిత్తం విచ్చేసిన భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు.శ్రీ చిగురుపాటి కుమారస్వామి ని.శ్రీ సత్యసాయి జిల్లా కిసాన్ మోర్చా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలోని రైతుల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి.శ్రీ చింత శరత్ కుమార్ రెడ్డి. రాష్ట్ర కౌలు రైతుల కో-కన్వీనర్.శ్రీ సోముగుంట హనుమంత్ రెడ్డి..జిల్లా ఉపాధ్యక్షులు.శ్రీ సురేందర్ రెడ్డి. పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ కుమారస్వామి మాట్లాడుతూ, శ్రీ సత్యసాయి జిల్లాలో అధిక సంఖ్యలో ఉన్న కౌలు రైతులకు.( సి సి ఆర్ సి ) కార్డుల పంపిణీ వేగవంతం చేయాలని సూచించారు. అలాగే కేంద్రప్రభుత్వంరైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న.ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి.పథకం ద్వారా రైతులకు అందుతున్న ప్రయోజనాలను వివరించారు. ప్రధానమంత్రి.,శ్రీ నరేంద్ర మోదీ.పిలుపు మేరకు రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని,



ప్రజల్లో కూడా ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలని ఆయన కోరారు. అధిక రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం వల్ల క్యాన్సర్, బీపీ, షుగర్ వంటి అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రకృతి వ్యవసాయం వల్ల ఆరోగ్యకరమైన ఆహారం ఉత్పత్తి చేయడంతో పాటు రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని వివరించారు. అదేవిధంగా శ్రీ సత్యసాయి జిల్లాలోని ఉద్యానవన (హార్టికల్చర్) రైతులకు ప్రత్యేక పంట రుణాలు మంజూరు చేసే అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపట్టేలా కృషి చేస్తానని శ్రీ కుమారస్వామి హామీ ఇచ్చారు.



# గంగమ్మ జాతరలో అన్నదాన సేవ

**నల్లచెరువు, జూన్ 20 మనం న్యూస్ :** మండలంలోని కమ్మవారిపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీ గంగమ్మ జాతర సందర్భంగా శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు కదిరి సిమ్స్ హాస్పిటల్ ఎండీ, ప్రజా సేవా నెట్‌వర్క్ వ్యవస్థాపకులు నిసార్ యాసీన్ ఖాన్ 250 మంది భక్తులకు అన్నదానం చేసి తన వంతు సహకారాన్ని అందించారు.జాతరకు విచ్చేసిన భక్తులకు భోజన వసతులు కల్పించడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. సమాజ సేవలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ సహకరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, సిమ్స్ హాస్పిటల్ సిబ్బంది,గ్రామస్తులు,భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత విద్యార్థుల బస్సు కష్టాలు పట్టవా మంత్రి లోకేష్?

- ఏపీఎస్ఆర్టీసీ ఇంచార్జ్ రీజనల్ మేనేజర్ (ఆర్ఎం)కి వినతిపత్రం అందజేసిన వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం నేతలు
- విద్యార్థుల స్కూల్స్ వరకు బస్-పాస్ సౌకర్యం కల్పించాలి
- ప్రభుత్వ విద్యని పటిష్టం చేయడంలో కూటమి సర్కారు విఫలం

**అనంతపురం, జూన్ 20 మనంన్యూస్ :** అనంతపురం:లి జిల్లాలో గ్రామీణ ప్రాంత విద్యార్థులు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ విమర్శించారు. ఈ మేరకు ఏపీఎస్ఆర్టీసీ ఇంచార్జ్ ప్రాంతీయ మేనేజర్ కె. శ్రీలక్ష్మికి వైస్సార్సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జిల్లా ఆర్టీసీకార్యాలయంలో వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బస్సు సౌకర్యం లేని గ్రామాలను గుర్తించి కొత్త సర్వీసులు ప్రారంభించాలని, విద్యార్థులు రద్దీ ఉన్న మార్గాల్లో అదనపు ట్రిప్పులు నడపాలని కోరారు. పాఠశాలలు, కళాశాలల సమయాలకు అనుగుణంగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ప్రాంతీయ మేనేజర్ ని కోరినట్లు తెలిపారు.రాష్ట్రంలో విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సమస్యలను పూర్తిగా గాలికొదిలేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బస్సులు లేక విద్యార్థులు ప్రతిరోజూ కిలోమీటర్ల మేర నడుచుకుంటూ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల సంక్షేమం కంటే ప్రచార కార్యక్రమాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. క్షేత్రస్థాయిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా ప్రకటనలకే పరిమితమవుతున్నారని మండిపడ్డారు.గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో విద్యకు



అత్యంత ప్రాధాన్యత కల్పించారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే దిశగాఅడుగులు వేస్తోందని ఆరోపించారు. ఒకవైపు విద్యార్థులపై ఆర్థిక భారం పెంచుతూ, మరోవైపు కనీస రవాణా సౌకర్యాలు కూడా కల్పించలేకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు.విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి జిల్లా వ్యాప్తంగాఆందోళనలుచేపడతామనిచంద్రశేఖర్‌యాదవ్ హెచ్చరించారు. కార్యక్రమంలో వైస్సార్సీపీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, నగర అధ్యక్షులు కైలాష్ ఉపాధ్యక్షులు అంజన్ రెడ్డి ప్రధాన కార్యదర్శులు పులి కార్తికేయ,హరీష్,చరణ్,ప్రశాంత్,బబ్లు, బాబాఇమ్రాన్,చరణ్,రియాజ్,అక్షయ్, మనోజ్, ప్రదీప్, నివాస్,శారీక్, ఫయాజ్, సోహెబ్, రఫీ, శేఖర్ పాల్గొన్నారు

# పారుశుద్య కార్మికులకు వీల్‌బరోస్‌లు పంపిణి చేసిన ఎమ్మెల్యే

**కదిరి, జూన్20 మనంన్యూస్:** కదిరి మున్సిపల్ ఆఫీస్ నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, మరియు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు పారిశుధ్య వీల్ బారోస్ లు పంపిణీ చేసిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ ,మున్సిపల్ సిబ్బంది, అధికారులు,టీడీపి నాయకులు , పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

